నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 13 , జూలై 2023 | 16 పేజీలు




## రెండవ విడత గొర్రెలు పంపిణీ



10లో...

## ఉచిత విద్యుత్‌పై మిన్నంటిన

# నిరసనలు

- విద్యుత్ సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు
- సీఎం కెసిఆర్, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం
- రహదారులపై రాస్తారోకోలు





ప్రభాతవార్త, సూర్యాపేట : ఉచిత విద్యుత్‌పై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. రైతులకు మూడు గంటల ఉచిత విద్యుత్ చాలు కానీ 8 గంటలు ఇవ్వచ్చని రేవంత్ చేసిన వ్యాఖ్యలను అధికార బిఆర్ఎస్ పార్టీ మంత్రులు సీరియస్‌గా తీసుకుని రేవంత్‌రెడ్డిపై ఫైర్ అయ్యారు. రైతులకు ఉచిత విద్యుత్‌కు కాంగ్రెస్ కట్టుబడి ఉందని ఉచిత విద్యుత్‌పై పేటెంట్ తమదేనని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బిఆర్ఎస్‌పై ఎదురుదాడికి దిగారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టాలని ఒక వైపు కాంగ్రెస్ అధిష్టానం మరో వైపు బిఆర్ఎస్ అధినాయకత్వం పిలుపు ఇవ్వడంతో ఇరు పార్టీల నాయకులు మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో పోటాపోటీగా నిరసనలు తెలిపారు. బుధవారం విద్యుత్ సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు చేపట్టారు. ప్రధాన రహదారిపై రాస్తారోకోలు చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను అధికార బిఆర్ఎస్ నాయకులు దగ్ధం చేశారు. నినాదాలు చేశారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బిఆర్ఎస్ మంత్రులు వక్రీకరిస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అంటుండగా ఉచిత విద్యుత్ వద్దంటున్న కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని

2లో...



## ఇకపై ఇంటర్ విద్యార్థులకు

## ఇంగ్లీష్ సబ్జెక్టులో ప్రాక్టికల్స్

ప్రథమ సంవత్సరంలోనే ఆర్ట్స్, సైన్స్, వొకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్స్

ఐఈఎల్‌టిఎస్ తరహాలో నిర్వహించనున్న బోర్డు

ఈ విద్యాసంవత్సరం నుంచే అమలు

ప్రభాతవార్త-నల్లగొండ : ఇంటర్మీడియట్‌లో ఈవిద్యాసంవత్సరం నుంచి రాష్ట్రంలోని ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్‌స నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకు రెండో ఏడాది భౌతిక, రసాయన, జీవ, వృక్షశాస్త్రాలతో పాటు వృత్తి విద్యాకోర్సులకే ప్రయోగ పరీక్షలు ఉండేవి. ఇకపై మొదటి ఏడాది విద్యార్థులకు ఆంగ్లంలో 20మార్కులు ప్రాక్టికల్స్‌కు, 80మార్కులు రాత పరీక్షకు కేటాయించారు. భాషా నైపుణ్యం పెంచేందుకు ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్ సిస్టం (ఐఈఎల్‌టిఎస్) తరహా సిలబస్, యాక్టివిటీస్ కరదీపక రూపొందించారు.తెలుగు అకాడమీ ద్వారా ఈ కరదీపికను ముద్రించనున్నారు. ఇక నుంచి ఇంగ్లీష్ లెక్చరర్లంతా ఆయా కరదీపిక ప్రకారమే ప్రాక్టికల్స్ నిర్వహించాలి. ఇంగ్లీష్ మాతృభాషగా ఉన్న దేశాలలో చదువుకోవాలన్నా, పనిచేయాలన్నా ఐఈఎల్‌టిఎస్ తప్పనిసరి. ఈపరీక్ష అత్యంత పకడ్బందీగా నిర్వహిస్తారు.

2లో...

## ప్రైవేట్

# దోపిడి



2లో...

- షాపులుగా మారిన ప్రైవేట్ పాఠశాలలు
- బడుల్లోనే యూనిఫాం, నోట్, పాఠ్యపుస్తకాల విక్రయాలు
- వ్యాపార సముదాయాలను మరిపిస్తున్న స్కూళ్లు
- ఫీజులు ఎక్కువ, వసతులు తక్కువ

నల్లగొండటౌన్ ప్రభాతవార్త : ప్రైవేట్ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విద్యనందించాల్సిన యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా విద్యతోవ్యాపారం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాం, టై,బెల్ట్‌ల అమ్మకాలతో బుక్ స్టాల్స్, బట్టల దుకాణాలను మరిపిస్తున్నాయి. నర్సరీ మొదలుకొని 10వ తరగతి వరకు పదుల సంఖ్యలో స్టడీ మెటీరియల్ అంటూ వేలాది రూపాయలకు విక్రయిస్తూ ప్రతి ఏటాలక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ యధేచ్ఛగా పాఠశాలల్లోనే పుస్తకాలను పుస్తకాలను వి క్రయిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.




# ఉచిత విద్యుత్‌పై మిన్నంటిన నిరసనలు



మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు రెండు రోజులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని బిఆర్ఎస్ పిలుపునిచ్చింది. దీంతో జిల్లా వ్యాప్తంగా రెండు పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలు, నిరసనలు మిన్నంటాయి. కోదాడ పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు కాంగ్రెస్ నాయకులు ధర్నా చేసి ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మాజీ ఎంపిపి వంగవేటి రామారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. రంగా థియేటర్ చౌరస్తాలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నినాదాలు చేశారు. నేరేడుచర్లలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ ముందు ధర్నా చేసి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయగా బిఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో చేసి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సూర్యాపేట పట్టణంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అంజద్‌అలీ నాయకత్వంలో ఆందోళన చేపట్టి సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఒక దశలో పోలీసులు రంగ ప్రవేశం చేసి కాంగ్రెస్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. తు ంగతుర్తి, హుజూర్‌నగర్, గరిడేపల్లి, మునగాల, నడిగూడెం, అనంతగిరి, తిరుమలగిరి, మోతె తదితర మండల కేంద్రాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా ఆందోళనలు చేపట్టారు. ఉచిత విద్యుత్ ఎత్తివేసే చర్యలకు కాంగ్రెస్ తెరలేపుతుందని అంటూ రేవంత్‌రెడ్డిపై మంత్రులు గంగుల కమలాకర్, జగదీశ్వర్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్,



ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రెండు రోజులు ఆందోళనలు చేపట్టాలని పిలుపునివ్వడంతో బిఆర్ఎస్ శ్రేణులు ధర్నాలు, రాస్తారోకోలు చేసి కాంగ్రెస్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. అమెరికాలో రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్‌పై రైతులకు సరఫరా చేసే విషయంలో చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టేందుకు బిఆర్ఎస్ నాయకులు ఆందోళనలు చేశారు. ఇదిలా ఉండగా రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి రైతులను రెచ్చగొట్టే చర్యలకు బిఆర్ఎస్ నాయకులు పాల్పడుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్లలో అవినీతి చోటుచేసుకుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీసు_్తన్నాయని అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారనే విషయాన్ని తట్టుకోలేకే బిఆర్ఎస్ నాయకులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి ఆందోళనలకు తెరలేపారన్నారు. 2004లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ ఫైల్‌పై మొదటి సంతకం చేసిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తు చేశారు. రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందన్నారు. బిజెపి తెచ్చిన రైతు వ్యతిరేక నల్లచట్టాలకు బిఆర్ఎస్ మద్దతు తెలిపి కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం సరైంది కాదని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని కెసిఆర్ హామీ ఇచ్చి రైతులను మోసం చేశారన్నారు. రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ నాయకులు చేసే తప్పుడు ప్రచారం మానుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీతో పాటు ఎనో ్న పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. విత్తనాలు, యంత్ర పరికరాలపై సబ్సిడీలను ఎత్తివేసిన ప్రభుత్వం రైతుల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. రుణమాఫీ హామీ అమలు జరిగేంత వరకు రైతుల పక్షాన కాంగ్రెస్ పోరు సాగిస్తుందన్నారు. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు విద్యుత్ మంటలపై చేపట్టిన ఆందోళనలు మిన్నంటి చర్చనీయాంశమయ్యాయి.

# ప్రైవేట్ దోపిడి

మొదటి పేజీ తరువాయి

నల్లగొండ జిల్లావ్యాప్తంగా 1000కు పైగా పాఠశాలలుండగా వాటిల్లో సుమారు 50వేలకుపైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

**ఫీజులు ఎక్కువ, వసతులు తక్కువ..**

ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే అధిక మొత్తంలో వసూలు చేస్తున్న యాజమాన్యాలు వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. కొన్ని పాఠశాలల్లో సామర్థ్యానికి మించిఇరుకు గదుల్లో 30నుంచి 50వరకు విద్యార్థులను కూర్చోబెట్టి బోధిస్తుండటంతో పాఠ్యాంశాలు అర్థమయ్యేదెలా అని తల్లిదం డ్రులు వాపోతున్నారు. మరోవైపు కొన్ని పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులుంటే మరుగు దొడ్లు, మూత్రశాలలు తక్కువ సంఖ్యలో ఉండటం వలన క్యూలో నిలబడి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇక నర్సరీ, ఎల్‌కెజి,యూకెజీ చిన్నారులు చాలా ఇబ్బందులు పడాల్సివస్తుందని తల్లిదండ్రులు వాపోతున్నారు.

**ఆర్థిక భారంతో సతమత..**

పాఠశాలలు ప్రారంభమైన నాటినుంచే ప్రైవేట్ పాఠశాలలు షాపులుగా మారాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. పట్టుమని పదిరోజులు కాకముందే పాఠశాలకు వచ్చిన విద్యార్థుల నుంచి స్టడీ మెటీరియల్ కొనాలనే ఉపాధ్యాయులు ఒత్తిడితో తల్లిదండ్రులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు. ప్రారంభంలో పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాఠ్యాంశాలు మొదలు పెట్టాల్సిన ఉపాధ్యాయులు టై, బెల్ట్‌లు, యూనిఫాం, షూ, స్టడీ మెటీరియల్ తప్పనిసరని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థిక భారంతో సతమతమవుతున్నారు.

**ఫీజుల మోత..**

కరోనా ఉధృతి కారణంగా గత రెండేళ్లుగా ప్రజలంతా ఇళ్లకే పరిమితమై పనులు లేక ఆర్థికంగా నష్టపోయారు. అంతేగాకుండా పాఠశాలలు సైతం మూతపడటంతో విద్యార్థులు కాస్తో.. కూస్తో చదువుకున్న చదువు సైతం మరిచిపోయారు. ఈ క్రమంలో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తే కాస్త విద్య మెరుగుపడుతుందనే ఆశతో పంపిస్తున్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న పాఠశాలల యజమాన్యాలు అధిక ఫీజులు పెంచడంతో నిరుపేద, మధ్య తరగతి ప్రజలకు పెనుభారంగా మారింది. అధిక ఫీజులను నియంత్రించాల్సిన అధికారులు సైతం తమకేమి సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్నారు. యాజమాన్యాలు ఫీజుల మోత మోగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధి కారులు అధిక ఫీజుల నియంత్రణపై దృష్టి సారించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలి..**

**– ఖమ్మంపాటి శంకర్, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి నల్లగొండ.**



ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యార్థుల నుంచి అదికంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి. మౌలిక వసతులు కల్పించకుండా ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు చేపట్టకపోవడం విచారకరం.

**పాఠశాలల్లోనే అధిక ధరలకు పుస్తకాల విక్రయం... మర్రి శ్వేత, గృహిణి,**



నల్లగొండ జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో బుక్‌స్టాళ్లను తలపించేలా స్టడీ మెటీరియల్ విక్రయాలు జరుపుతున్నారు. యాజమాన్యాలు ధరలు నిర్ణయించి పైసా తగ్గకుండా అధిక ధరలకు విక్రయించడంతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థికభారం పడుతుంది. ప్రైవేట్ పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి పుస్తకాలను విక్రయిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.

# సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**మిర్యాలగూడ క్రైం, జూలై 12 ప్రభాతవార్త**

టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రైతులకు వ్యతిరేకంగా మాట్లాడినట్లు అయన మాటలను వక్రీకరించినట్లు డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్ అరోపించారు. కాంగ్రెస్ నాయకుల పట్ల తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నందున నిరసనగా బుధవారం మిర్యాలగూడ రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య, శ్రీను, అర్జున్, అరీఫ్, సలీం, శ్రీనివాస్, షేక్ ఇమ్రాన్, బసయ్య, పొదిల వెంకన్నయాదవ్, గౌస్, తలకొప్పుల సైదులుమాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ఇంటర్ విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టులో ప్రాక్టికల్స్

మొదటి పేజీ తరువాయి

వినడం, మాట్లాడటం, రాయడం, చదవడంలో పలు అంశాలను పరీక్షిస్తారు. ఇంగ్లీష్ ల్యాబ్‌లు ఏర్పాటుచేసి, వాటిల్లో విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షిస్తారు. విద్యార్థుల ఉచ్ఛారణ, వాక్యనిర్మాణం, వ్యాకరణ దోషాలను సరిచేస్తారు. ఇదే తరహా ప్రాక్టికల్స్‌లో కూడా అమలు చేయాలని అధికారులు నిర్ణయించారు.

**ఉద్యోగావకాశాలు పెంచాలనే..**

ఇంటర్ బోర్డు పాలకమండలి కొత్త విద్యాసంవత్సరంలో చేసిన సంస్కరణల్లో ఆంగ్లంలో ప్రాక్టికల్స్ ఒకటి. ప్రయోగ పరీక్షల్లో భాగంగా తరగతి గదిలో సందర్భాలకు అనుగుణంగా ఆంగ్లంలో మాట్లాడిస్తూ పరీక్షించనున్నారు. అందుకు తగినట్లు నమూనాలు రూపొందించారు. వీటితో విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతోపాటు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇంటర్‌లో ఇంగ్లీష్ పరీక్షకు ఇదివరకు 100మార్కులకు నిర్వహించేవారు. తాజా విధానంలో 80మార్కులు థియరీ, 20మార్కులు ప్రాక్టికల్స్‌కు ఉంటాయి. ప్రస్తుతం ఇంటర్ సైన్స్, వొకేషనల్ విభాగం విద్యార్థులకు సెకండియర్‌లోనే ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నారు. ఇదే తరహాలో ఫస్టియర్‌లో ఆర్ట్స్, సైన్స్, వొకేషనల్ విద్యార్థులకు ఇంగ్లీష్‌లో ప్రాక్టికల్స్ అమలు చేస్తారు. దీంతో ఫస్టియర్‌లో ఇంగ్లీష్, సెకండియర్‌లో సైన్స్ సబ్జెక్టుకు ప్రాక్టికల్స్ ఉంటాయి.

**పోటీపడగలరా..?**

గతంలో పదో తరగతి వరకు వ్యాకరణం, వాక్య నిర్మాణంపై శిక్షణ ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ విధానం ఎక్కడా లేదు. కోవిడ్ కారణంగా ఆన్‌లైన్ చదువులు విద్యార్థులను అయోమయంలోకి నెట్టేశాయి. ఈనేపథ్యంలో గ్రామీణ విద్యార్థులు పట్టణాల్లో చదివిన వారితో ఆంగ్లంలో పోటీ పడగలరా అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోదీ ప్రభుత్వాని గద్దెదించాలి

**–మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**

**మిర్యాలగూడ రూరల్, జూలై 12 ప్రభాతవార్త :** ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దెదించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని జెఎస్అర్ ఫంక్షన్‌హాల్లో నిర్వహించిన నియోజకవర్గస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో అయన పాల్గొని మాట్లాడుతూ ఒకే దేశం ఒకే మతం , ఒకే ప్రభుత్వ విధానాలకు మోదీ ప్రయత్నాలు చేస్తున్నాడని, అందులో భాగంగానే ప్రజల మధ్య చిచ్చు రేపి రాజకీయ లబ్ధిపొందుతున్నాడన్నారు. ప్రజాధనాన్ని కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతున్న మోదీని గద్దెదింపేందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం కావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డబ్బీకార్ మల్లేష్, జగదీష్‌చంద్ర, రవినాయక్, గౌతమ్‌రెడ్డి, పాండు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**చందంపేట,12జూలై,(ప్రభాతవార్త):**

తెలంగాణ ప్రభుత్వం సిఎం కెసిఆర్ నేతృత్వంలో రైతులకు ఉచితంగా 24గంటలు ఇస్తుంటే 3గంటల విద్యుత్ చాలు అంటూ టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై చందంపేట మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చందం పేట, నేరేడుగొమ్ము మండల కేంద్రాలలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా నేరేడుగొమ్ము బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లోకసాని తిరుపతయ్య,?చందంపేట రైతుబంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్‌లు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డారు.ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనం అన్నారు.సిఎం కెసిఆర్ రైతు కాబట్టే రైతుల కష్టాల గురించి ఆలోచించారని అన్నారు.రైతుబంధు,రైతుబీమా పథకాలు ప్రవేశపెట్టారన్నారు. బిజెపి కాంగ్రెస్ పార్టీలు రైతులను పట్టించుకోవడం లేదని అన్నారు.దేశాన్ని పాలిస్తున్న పార్టీలు రైతులను చులకనగా చూస్తున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి బాలు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ ముక్కమళ్ల బాలయ్య,ఆరేకంటి రాములు,పల్స వెంకటయ్య, బిఆర్ఎస్ నాయకులు గిరి,కుమార్, మోహన్‌రాజు, బిఆర్ఎస్ నేరేడుగొమ్ము యువజన విభాగం,మండల అధ్యక్షులు కుంభం నరేష్, వెంకటయ్య, సాయన్న, పల్స శ్రీనివాస్,కోట్ల కృష్ణ, బుజ్జయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సి వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలి

**నకిరేకల్, జూలై 12 (ప్రభాతవార్త :**



ఎస్సి వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ఎమ్మార్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నల్లగొండ జిల్లా ఇంచార్జి బోడ సునీల్ మాదిగ డిమాండ్ చేశారు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ వరంగల్‌లో జరిగే జాతీయ కార్యవర్గ సమావేశానికి గురువారం నకిరేకల్ నుండి బయలుదేరుతున్న సందర్భంగా జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. రానున్న పార్లమెంట్ సమావేశాలలో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంగూరి ప్రసాద్, పందిరి రమేష్, ఎర్ర రాములు, కొండేటి సైదులు, గిగ్గుల నాగరాజు, ఉపేందర్, ఐలపాక అనిల్, మాచర్ల ప్రవీణ్, రాజు, సురేష్, ఆకారపు నర్సింహ్మ, బొజ్జ వీరయ్య, గిరి తదితరులు ఉన్నారు.

## మహిళా సదస్సును జయవంతం చేయాలి

**దేవరకొండ,12జూలై,(ప్రభాతవార్త):**



బహుజన సమాజ్‌వాది పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 30న దేవర కొండలో జరిగే మహిళా సదస్సును విజయవంతం చేయాలని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు,దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు రమావత్ రమేష్ నాయక్‌లు పేర్కొన్నారు. బుదవారం పట్టణంలోని అంబేద్కర్ గ్రంధాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార లక్ష్యంగా ఆర్ఎస్ఎస్ ప్రవీణ్ కుమార్ అడుగు జాడల్లో నడుస్తూ ప్రతి కార్యకర్త పార్టీకోసం కష్టపడి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోడి భీం ప్రసాద్, పోకల ఎలిజిబెత్ రాణి, ఎర్ర కృష్ణ జాంబవ్, కొండ లలిత, బర్రె సహని,గాలి ప్రకాష్, బాలు నాయక్, యాదయ్య, వెంకట్, ద్రావిడు, గ్యార యాదగిరి, సామెల్, హరి,మురళి, చంటి ,భారత్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న రీతిలో పంచాయతీ కార్మికుల దీక్షలు

**చౌటుప్పల్, జూలై 12 (ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేపట్టిన దీక్షలు బుధవారం వినూత్న రీతిలో అర్ధనగ్నంగా దీక్షల్లో కూర్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.పాషా, జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులచే వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. వారి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అర్హులైన కార్మికులను బిల్ కలెక్టర్లుగా, పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నోతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఎలువర్తి నర్సింహ, పాపయ్య, పంచాతయీ కార్మికులు తదితరులున్నారు.

## రైతులను అన్ని విధాల మోసం చేస్తున్న సిఎం

**దేవరకొండ,12జూలై,(ప్రభాతవార్త):**



ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీపై అనర్హత వేటును నిరసిసూనత చేపట్టిన సత్యాగ్రహ దీక్షను నీరు గార్చాలని ఉచిత విద్యుత్‌పై దృష్టి మర ల్చారని దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ కుట్రకు నిరసనగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ ఆదేశాల మేరకు బుధవారం దేవరకొండ మండల సబ్ స్టేషన్ వద్ద దేవరకొండ మండల పార్టీ ఆధ్య ర్యంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ పట్టణ అధ్యక్షులు మహ్మద్ యూనిస్, దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి వెంకటయ్య, పార్టీ ఉపాధ్యక్షులు వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి ఎరుకల అశోక్ గౌడ్, నాయక్ కుర్ర, దేవరకొండ మంల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, ఎస్టీ సెల్ దేవరకొండ మండల అధ్యక్షులు దుబ్బ చరణ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమెన్, నాయకులు ముక్కురోజు రాజు, భాను చందర్, సుభాష్, అనిల్ గౌడ్, ఆంజనేయులు, ఫయాజ్, వెంకటయ్య, మురళి,, హరి వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్‌లో చేరికలు

**నార్కట్‌పల్లి,జూలై 12 (ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని, వారికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధ వారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఆయన సమక్షంలో చిన్న నారాయణ పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు.పార్టీలో చేరిన సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు ఊదరి లింగయ్య,ఊదరి సతీష్ మరియు ఇతర నాయకులకు ఆయన పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్త నర్సింహ్మ యాదవ్, చెర్వుగట్టు ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు యానాల శ్రీనివాస్ రెడ్డి, కోఆపరేటివ్ డైరెక్టర్ ఊదరి అంజయ్య, ఉపసర్పంచ్ అనిత మల్లికార్జున్, వార్డు సభ్యులు బొబ్బిలి వెంకట్, టీఆర్ఎస్ యూత్ లీడర్ కుందూరు ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘ భవనానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే పైళ్ల

**బీబీనగర్, జూలై 12 (ప్రభాతవార్త**

బీబీనగర్ మండలం రహీంఖాన్‌గూడ గ్రామంలో అసంపూర్తిగా మిగిలిపోయిన యాదవ సంఘం భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని కోరగా, తన సిడిఎఫ్ నిధుల నుంచి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, ఉప సర్పంచ రాపాక జంగయ్య, ( గ్రామశాఖ అధ్యక్షులు పంజాల రామారావు, దండబోయిన స్వామి, పంజాల బాలరాజు, నరహరి, మునుకుంట్ల సత్యనారాయణ, మంచాల ప్రభాకర్, పేరబోయిన లక్ష్మీనారాయణ, బొల్లి ధన్‌రాజు, రాపాక బసవయ్య, దండబోయిన నరసింహ, మల్లేశం, మహేందర్ తదితరులున్నారు.

## ఘనంగా గురుసత్కారం

**నార్కట్‌పల్లి,జూలై 12 (ప్రభాతవార్త**



గ్రామంలో నాభిశిల(బొడ్రాయి) ప్రతిష్ఠాపన చేసి గ్రామానికి మంచి చేకూరేలా పూజలు చేస్తున్న అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులుకు ఘనంగా గురుసత్కారం చేశారు.నాభిశిల ప్రతిష్ఠాపన 41వ రోజు మండల పూజ కార్యక్రమంలో భాగంగా అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. పూజా కార్యక్రమాలలో భాగంగా గణపతి పూజా, పంచామృతా భిషేకం, జలాభిషేకం, అలంకరణ మహోత్సవం, నైవేద్యం మహాహారతి, తీర్థ ప్రసాద వితరణ చేశారు.గ్రామ ప్రజలు అర్చకులు నరసింహాచార్యులకు గురుసత్కారం చేసి ఆయన ఆశీస్సులు తీసుకున్నారు.కార్యక్రమంలో అర్చక బృందం నాగార్జున , నవీన్ శర్మ, గట్టోజు హరిచారి, మణికంఠచార్యులు, గ్రామ పెద్దలు పైళ్ళ నర్సిరెడ్డి, బోరవెల్లి నాగిరెడ్డి, శేఖర్ రెడ్డి, భాషబోయిన భరత్, దొండ నరేశ్, భాషబోయిన దశరథ, మహిళలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల సంక్షేమానికి ప్రభుత్వం కృషి - ఎమ్మెల్యే

**నార్కట్‌పల్లి,జూలై 12 (ప్రభాతవార్త**



ముదిరాజ్‌ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, వారికి న్యాయం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.బుధవారం నార్కట్‌పల్లిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ముదిరాజ్ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ భవన నిర్మాణం మరియు పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు.కేసీఆర్‌కు టిఆర్ఎస్‌కు తమ మద్దతును అందించాలని కోరారు.అనంతరం సంఘం ఆధ్వర్యంలో ఆమనను ఘణంగా సన్మానించారు.కార్యక్రమంలో ముదిరాజ్ సంగం సభ్యులు పాల్గొన్నారు.

## ఏడవ రోజుకు చేరుకున్న కార్మికుల సమ్మె

### మోకాళ్లపై అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన

**నార్కట్‌పల్లి,జూలై 12 (ప్రభాతవార్త**



తమ న్యాయపరమైన డిమాండ్లను తీర్చాలంటూ గ్రామపంచాయితీ సిబ్బంది రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు నిర్వహిస్తున్న గ్రామపంచాయితీ సిబ్బంది నిరవధిక సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది.బుధవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని సమ్మె శిబిరంలో కార్మికులు మోకాళ్ళపై అర్ధనగ్న ప్రదర్శన చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా జేఏసి నాయ కులు వర్రె నరసింహ, శివశంకరప్ప తదితరులు మాట్లాడుతూ సిబ్బంది అందరినీ పర్మనెంటు చేయాలని, 11వ పీఆర్సీలో నిర్ణయించిన మిని మమ్ బెసిక్ 19 వేల రూపాయలు వేతనంగా చెల్లించాలని, కారో బార్‌లు, కార్యదర్శులుగా అర్హులను నియమించాలని చేస్తున్న పలు డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం జేఏసి నాయకులను వెంటనే చర్చలకు పిలిపించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎండి గౌసుద్దీన్, ఎన్ నరసింహ మరియు మంద ఎల్లయ్య, మంద శంకర్, చిక్కుల రమేశ్, లింగస్వామి, లింగాల నర్సమ్మ, యాదమ్మ, పూలమ్మ,శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కెసిఆర్ ప్రభుత్వం విఫలం

*కోదాడ రూరల్, జూలై 12 (ప్రభాతవార్త)*

విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కెసిఆర్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఎఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆరోపించారు. విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్‌లో భాగంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలను బంద్ చేయించారు. అనంతరం ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు దాటినా ఇంత వరకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు అందించలేదని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక, బోధనేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్‌తో ప్రభుత్వం చెలగాటమాడుతుందని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు, పూర్తి స్థాయిలో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించలేదని, విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా ప్రభుత్వం విద్యా సంస్థల్లో బాత్‌రూమ్‌లను నిర్మించి స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికులకు ఆరు నెలల బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు, కళాశాలల్లో వసతులు కల్పించి పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు, ఉపకార వేతనాలు పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను, బోధనేతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు నరేష్, చందర్‌రావు, చేపూరి కొండలు, రవి, దాసరి సాయికృష్ణ, బాబా, అనిల్, సాయి, కళ్యాణ్, నందు, వేణు, ఉదయ్, ప్రవీణ్, మణి, చరణ్, రాజేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతే మన తొలి ప్రాధాన్యం కావాలి : టి.రఘుపతి

*బీబీనగర్, జూలై 12 (ప్రభాతవార్త)*

పరిసరాల పరిశుభ్రతే మన తొలి ప్రాధాన్యం కావాలని హెచ్‌పిసిఎల్ డిజిఎం టి.రఘుపతి అన్నారు. మండలంలోని పడమటి సోమారం, వెంకిర్యాల గ్రామాల్లో బుధవారం హెచ్‌పిసిఎల్ ఫ్యూచర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా పలు పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించాలని, తద్వారా అంటువ్యాధుల నిర్మూలన జరుగుతుందని దీంతో అనారోగ్యం బారిన పడకుండా దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు తమ పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అనంతరం మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. వెంకిర్యాల, పడమటి సోమారం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. విద్యార్థులచే స్వచ్ఛత పక్వాడా ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాలలకు చెత్త కుండీలు, జనపనార సంచులు, పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్‌లు, జనపనార సంచులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పిసిఎల్ అసిస్టెంట్ మేనేజర్ నాగ అయ్యప్ప, మునినాయక్, పాఠశాల ప్రిన్సిపల్ రంగయ్య, కార్యదర్శి సత్తిరెడ్డి, ఉప సర్పంచ వెంకటేశం తదితరులున్నారు.



# ఉచిత విద్యుత్ రద్దుకు కాంగ్రెస్ కుట్రలు

*అనంతగిరి, జూలై 12 (ప్రభాతవార్త)*

రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ దురా ్మర్గపు ఆలోచన చేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కెటిఆర్ పిలుపు మేరకు వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో అందిస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌పై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రైతుల సంక్షేమం కోసం ఏనాడు ఆలోచించని కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం కెసిఆర్ పాలనలో అందుతున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అధికారంలోకి వస్తే అందకుండా చేస్తామంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప నాడు తెలంగాణ ఉద్యమాన్ని వ్యతిరేకించిన రేవంత్‌రెడ్డి నేడు పచ్చబడ్డ తెలంగాణను చూసి విషం చిము ్మతున్నాడన్నారు. పైశాచికత్వంతో తెలంగాణ సమాజంపై పగబట్టినట్లు వివక్ష చూపుతున్న కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ అధ్యక్షుడికి రాబోయే ఎన్నికల్లో రైతులే గుణపాఠం చెబుతారన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్, ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి అధ ్యక్షుడు వేనేపల్లి వెంకటయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సొసైటీ ఛైర్మన్లు, మండల ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 12 ప్రభాతవార్త*

జుగ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు రూ.19 వేల కనీస వేతనం అందించాలని బిఎస్‌పి నియోజకర్గ ఇంచార్జీ అందోజు శంకరాచారి డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద కార్మికులు చేపట్టిన దీక్షలకు బుధవారం ఆయన సంఘీభావం తెలిపారు. పంచాయతీ కార్మికులను అణచివేసే దోరణిలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సారధ్యంలో బహుజన రాజ్యం వచ్చిన వెంటనే న్యాయమైన సమస్యలను పరిష్కరించకోడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కత్తుల నరసింహ, సోమేశ్వర్, వంగూరి శ్రీశైలం, ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు యాదయ్య, అధ్యక్షులు చంద్రకాంత్, భాస్కర ఈశ్వర్, లోడ యాదయ్య, నర్సింహాచారి, వీరస్వామి, రాములు, సైదులు, భాగ్యమ్మ, గంగమ్మ, కోమ, అశోక్, మారయ్య, సత్య, ప్రవీణ్, యాదమ్మ, యశోద, సౌజన్య, లక్ష్మమ్మ, రఘుపతి, నవీన్, విజయ్, చక్రియ, ఈశ్వర్, రఘు, బొందెల భిక్షం తదితరులున్నారు.



## కోదాడ వార్త



## తరతరాలుగా తిష్టవేసిన అవినీతిని రూపుమాపడమే లక్ష్యంగా పనిచేస్తా

*కోదాడ రూరల్, జూలై 12 (ప్రభాతవార్త)*



స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు కావస్తున్నా పాలకుల అవినీతి చీడ అంతం కావడం లేదని, తరతరాలుగా తిష్టవేసిన అవినీతిని రూపుమాపడమే లక్ష్యంగా పనిచేస్తానని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఓయు జెఏసి అధ్యక్షుడు డాక్టర్ మల్లెబోయిన అంజియాదవ్ అన్నారు. పట్టణంలోని తన నివాసంలో మన ఊరుకు... మన గడపకు... మన అంజన్న కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంజియాదవ్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో తరతరాలుగా తిష్ట వేసిన అవినీతిని, వారసత్వ రాజకీయాలను రూపుమావడానికి నియోజకవర్గ వ్యాప్తంగా గడప గడపకు వెళ్లి ప్రతి కుటుంబ సభ్యులను కలవనున్నట్లు తెలిపారు. ఈ నెల 14 నుండి ఆగస్టు 27 వరకు కార్యక్రమం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్‌నాయుడు, కతిమాల వెంకన్న, బాబు, వంశీ, సాయి, నవీన్, గోపి, నాగరాజు, బండి గోపి, నిహాల్, కోటేష్, చంటి, సాయి, గోపి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ శ్రేణులు

*మునగాల, జూలై 12 (ప్రభాతవార్త)*



ఉచిత విద్యుత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిపిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం బిఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై దగ్ధం చేశారు. ఈ సందర్భ ంగా మునగాల పిఏసిఎస్ ఛైర్మన్ కందిబండ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత తెలంగాణ ప్రాంతం మొత్తం చీకటిమయమవుతుందని నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ నిండు శాసనసభలో ప్రకటిస్తే ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ సాధించిన తరువాత నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 9 సంవత్సరాలుగా నిరంతరాయంగా ఉచిత విద్యుత్‌ను అందిస్తుంటే కళ్లుండి చూడలేని కబోదుల్లాగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రైతాంగం, వ్యవసాయం పట్ల చిన్న చూపు చూస్తుందన్నారు. భవిష్యత్‌లో తెలంగాణ రైతులు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ది చెబుతారన్నారు. రేవ ంత్‌రెడ్డి తన వా ్యఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, ఉడుం కృష్ణ, తొగరు సీతారాములు, గన్నా నర్సింహారావు, ఎల్‌పి రామయ్య, నల్లపాటి నాగరాజు, ఎల్‌పి వెంకయ్య, చిర్రా శ్రీను, నవీన్‌రెడ్డి, రాజేష్, కొండా రామాంజనేయులు, గురుమూర్తి, శ్రీను, ప్రభాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక పునరుజ్జీవనానికి కృషి చేసిన కొమర్రాజు

**నడిగూడెం, జూలై 12 ప్రభాతవార్త**



తెలుగు నేల సాంస్కృతిక పునరుజ్జీవనానికి అహర్నిశలు కృషి చేసి నాటి తరానికే కాకుండా నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన మహా మనిషి కొమర్రాజు వెంకటలక్ష్మణరావు. ఆయన శత వర్ధంతి సభ నడిగూడెం రాజా వారి కోటలో నేడు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. భాషా, సాహిత్యం, సంస్కృతి, శాసన శోధన, లోతైన చారిత్రక దృష్టి, చరిత్ర రచన, హేతుబద్ధమైన వాదనా పటిమ, ప్రతి రంగంలోనూ తన వైన అడుగు జాడలను వదిలిన మేధోశిఖరం లక్ష్మణరావు. విజ్ఞాన చంద్రిక గ్రంథ మండలి, విజ్ఞాన చంద్రిక పరిషత్ వంటి సంస్థల నిర్మాణం, విజ్ఞాన సర్వస్వ రచనా వ్యాసంగం, విజ్ఞానమే ఊపిరిగా బతికి తెలుగు నేల నాలుగు చెరువుల విజ్ఞాన వీచికలను ప్రసరింపజేసిన దారి దీపం లక్ష్మణరావు. విజ్ఞాన వీచికలనే కాదు మానవత్వాన్ని పరిమళింపజేసిన రారాజు కొమర్రాజు. మరాఠి, ఆంగ్ల, తెలుగు భాషల్లో స్వంత రచనలు చోటుచేసుకున్న ఈ గ్రంథంలో ఆయన అనితర సాధ్య మార్గపథ, దార్శనికత, విరాట్ రూపంలో దర్శిమవుతుంది. లక్ష్మణరావు శత వర్ధంతి సందర్భంగా నేడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, మంత్రులు హాజర వుతున్నట్లు కొమర్రాజు వెంకట లక్ష్మణ్‌రావు సాహితీ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు కె. జితేంద్రబాబు తెలిపారు. 1875-1923 మధ్య కాలంలో ఆయన జీవించి ఉన్నారు. ఆయన పరిశోధనలు, సాహిత్యం, భాషా చరిత్ర తదితర అంశాలను గుర్తు చేసుకునేందుకు నిర్వహిస్తున్న ఈ సభలో అందరు పాల్గొని విజయవంతం చేయాలని జితేంద్రబాబు కోరారు.

## కెసిఆర్ ప్రభుత్వానికి పతనం తప్పదు

**...బాస్కర్ నాయక్**

**త్రిపురారం,12జులై,ప్రభాతవార్త:**



మోస పూరిత మాటలతో ప్రజలను మభ్యపెడుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వానికి పతనం తప్పదని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాస్కర్ నాయక్ అన్నారు. టిపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ,పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస రెడ్డితో కలిసి మాట్లాడుతూ ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పేటెంట్ అని ,రైతులకు నాణ్యమైన మెరుగైన విద్యుత్‌ను అందించకుండా ,24గంటలు ఉచిత విద్యుత్ పేరుతో ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని,కమీషన్లకు కక్కుర్తి పడి విద్యుత్ కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడుతుందని అన్నారు.హామీల అమలులో విఫలమైన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను గాలికి వదిలేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2లక్షల రూపాయల రుణమాఫీ,500లకే గ్యాస్,15వేల రూపాయలు రైతుబంధు, 4వేల రూపాయల పెన్షన్ ట్రైగర్ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గట్టు యాదగిరి, నాయకులు అమరేందర్‌రెడ్డి, చిలుముల శీను, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సైదులు, పద్మ, బాలకృష్ణ, గుండెబోయిన వేణు, తదితరులు ఉన్నారు.

## నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి: ఎమ్మెల్యే చిరుమర్తి

**చిట్యాల రూరల్, జూలై 12 ప్రభాతవార్త**



ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం బోయగుబ్బ గ్రామానికి చెందిన గంధమల్ల కర్ణమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నది. చికిత్సకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే చిరుమర్తి దృష్టికి తీసుకెళ్లగా ఆయన తక్షణమే స్పందించి సీఎం సహాయనిధి నుండి లక్ష రూపాయలు ఎల్ఓసీ మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసీ పత్రాన్ని నార్కెట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో బాధితురాలి కుటుంబానికి ఆయన బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొలను వెంకటేశంగౌడ్, మర్ల రాంరెడ్డి, మండల అధ్యక్షుడు ఆవుల అయిలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల వంటా వార్పు

**నడిగూడెం, జూలై 12 ప్రభాతవార్త**



సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె 7వ రోజుకు చేరింది. బుధవారం వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న మాట్లాడుతూ కార్మికులకు వేతనాలను పనికి తగినట్లుగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వం కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటుందన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలను పెంచడం లేదని విమర్శించారు. కనీస వేతన చట్టం ప్రకారం గ్రామపంచాయితీ కార్మికులకు నెలకు రూ. 26 వేలు వేతనం ఇవ్వాలన్నారు. పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్, గ్రామపంచాయితీ కార్మికులు చిమట నాగరాజు, మధుసూదన్, తిరపయ్య, గురవయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**మునగాల, జూలై 12 ప్రభాతవార్త**



టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డిల పిలుపు మేరకు బుధవారం స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య మాట్లాడుతూ 9 సంవత్సరాల్లో విద్యుత్ సంస్థలను రూ. 60 వేల కోట్ల అప్పుల్లో ముంచి తన అవినీతిని బలిపెట్టిన ఘనుడు సీఎం కెసిఆర్ అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐఎన్‌టియుసి అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు మట్టయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

**చిట్యాల, జూలై 12 ప్రభాతవార్త**

రైతు భీమా పథకం కోసం జూన్ 18 వరకు నూతన పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారు అవసరం లేదని, నూతన పాస్ బుక్ పొందిన వారు మాత్రం దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకోవడానికి ఆగస్టు 5 చివరి తేదీ అని తెలిపారు. 18-59 సంవత్సరాల ఉన్న వారు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. ఆధార్ కార్డులో మార్పులు, నామిని పేరు, మార్పు ఉన్న వారు సమీప క్లస్టర్ ఏఈవోను సంప్రదించాలని సూచించారు. రైతు భీమా దరఖాస్తు కోసం పట్టాదార్ పాస్‌బుక్, బ్యాంకు పాస్‌బుక్, నామిని ఆధార్ కార్డు జీరాక్స్, రైతు భీమా ఫారంను సమీప క్లస్టర్ స్థాయి రైతు వేదికలో స్వయంగా పట్టాదారు వచ్చి దరఖాస్తు అందించాలని కోరారు.

## ఎన్‌కెఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 100 కెజిల బియ్యం అందజేత

**మునగాల, జూలై 12 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మునగాలకు చెందిన కొత్తపల్లి చుక్కమ్మ కుటుంబానికి ఎన్‌కెఆర్ ట్రస్టు ద్వారా బుధవారం 100 కెజిల బియ్యాన్ని అందించినట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ వారి కుటుంబానికి బాసటగా ట్రస్టు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భ ంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## రైతు భీమా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలి

**అనంతగిరి, జూలై 12 ప్రభాతవార్త**

18 జూన్, 2023 వరకు కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలు వచ్చి 18-59 సంవత్సరాల వయస్సు గల రైతులు వెంటనే సంబంధిత వ్యవ సాయ విస్తరణాధికారుల వద్ద రైతు భీమా పథకానికి దరఖాస్తులు చేసు కోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి తెలిపారు. రైతులు దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదార్ పాస్ పుస్తకం జీరాక్స్, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు వివరాలను స్వయంగా వచ్చి దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**నడిగూడెం, జూలై 12 ప్రభాతవార్త**



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రమైన నడిగూడెంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు బుధవారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాతే విద్యుత్ సమస్య తీరింద న్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంలో విద్యుత్ రంగంలో ఎన్నో సంస్కరణలు చేపట్టి విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు నర్సి రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దేవబత్తిని వెంకటనర్సయ్య, నాయకులు ఆంజనేయులు, కాసాని పుల్లయ్య, ఉపేందర్, జలీల్, వెంకటేశ్వర్లు, నలమాద నారాయణరావు, లాల్ మహ్మద్, మహేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**కట్టంగూర్, జూలై 12 ప్రభాతవార్త**

రైతు బీమా పథకానికి 18 జూన్ 2023నాటికి పాసుబుక్‌లు వచ్చి ఇప్పటివరకు రైతు భీమ దరఖాస్తు చేసుకోనివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సంకోజు శ్రీనివాస్ రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ 18నుండి 59 సంవత్సరాలు వయస్సు వారు మాత్రమే అర్హులని, అలాగే ఇదివరకే రైతు బీమా చేయించుకున్న రైతులు ఆధార్‌కార్డులో ఏమైనా మార్పులు ఉన్నా లేదా నామినీని మార్చాలనుకున్న తమ తమ క్లస్టర్ ఏ.ఇ.ఒ గారిని సంప్రదించాలని సూచించారు.అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవడానికి పాస్ బుక్ జీరాక్స్, పట్టాదార్ ఆధార్ జీరాక్స్, నామినీ ఆధార్ జీరాక్స్, రైతు బీమా ఫారం జతచేసి అందజేయాలని ఎఒ ఎస్.శ్రీనివాస్ సూచించారు.

## ఎడమ కాల్వకు నీటి విడుదల

**నాగార్జున సాగర్, జులై 12, ప్రభాతవార్త:** త్రాగునీటి అవసరాల కొరకు డ్యాం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం సాగర్ డ్యాం ఎడమ కాలువకు నీటిని విడుదల చేసినట్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టు డి.ఈ.పరమేష్ తెలిపారు. ప్రస్తుతం సాగర్ జలాశయం నీటిమట్టం 590 అడుగుల గాను 519 అడుగులుగా ఉన్నది. మొదటగా 1000క్యూసెక్కుల నుండి ప్రారంభించి క్రమంగా 4000 క్యూసెక్కుల వరకు విడుదల చేయనున్నట్లు వారు తెలిపారు. తాగునీటి కోసం పాలేరు రిజర్వాయర్ వరకు నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు.

# పంచాయతీ కార్మికుల సమ్మెకు దైద సంఘీభావం

## పార్టీ నేతలతో కలిసి రూ.పదివేల ఆర్థికసహాయం

కట్టంగూర్, జూలై 12 ప్రభాతవార్త

మండల గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్‌పార్టీ పక్షాన సంఘీభావం తెలిపారు టిపిసిసి కార్యనిర్వాహక మాజీ కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి దైద రవీందర్. ఈమేరకు బుధవారం మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి పంచాయతీ కార్మికులు చేస్తున్న దీక్షా శిబిరానికి చేరుకుని తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈసందర్భంగా వారికి ఖర్చుల నిమిత్తం రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం దైద రవీందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలను పెంచి క్రమబద్ధీకరించాలని, వారిని కారోబార్లుగా, బిల్‌కలెక్టర్లుగా, పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. వారం రోజులుగా పంచాయతీ కార్మికుల సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, ఈదులూరు మాజీ ఎంపిటిసి చింత



వెంకట్‌నర్సు, గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, బండారు ఆనంద్, కాపుగంటి గోపి, ఊట్కూరి శ్రీను,దిలీప్ రెడ్డి, లక్ష్మీనారాయణ, వీరస్వామి, పొడిచేటి శ్రీకాంత్, నాగరాజు, చిత్తలూరి రాజు, వంశీధర్ రెడ్డి,అబ్దుల్ మజీద్,పందిరి సతీష్ , కందికంటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని సన్మానించిన దైద రవీందర్

నకిరేకల్, జూలై 12 ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం రాహుల్‌గాంధీపై చేస్తున్న వేధింపులను నిరసిస్తూ హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టిపిసిసి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్ళిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువలు, బొకేలతో సన్మానించినట్లు కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# రైతు వ్యతిరేకతను కప్పిపుచ్చేందుకు టిఆర్ఎస్ కుట్ర

రామన్నపేట, జూలై 12 ప్రభాతవార్త

టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి ఉచిత విద్యుత్‌పైన అమెరికా పర్యటనలో మాట్లాడిన మాటలను పూర్తిగా వక్రీకరించి తెలంగాణ రాష్ట్ర రైతులను ప్రజలను తప్పుదోవ పట్టించడం కోసం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ పెరుగు తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కేటీఆర్ రైతుల్లలో ప్రజలలో కాంగ్రెస్ పార్టీని బధునామ్ చేయడం కోసమే ఒక కుట్ర పూర్తికంగా వ్యవహరిస్తున్నారని మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి జమీరోద్దీన్ అన్నారు. 2004లోనే కాంగ్రెస్ పార్టీ ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే మొదటి సంతకం కూడా ఉచిత విద్యుత్ పైన పెట్టిన చరిత్ర కాంగ్రెస్‌పార్టీకి ఉన్నదన్నారు.కాంగ్రెస్ పార్టీ పథకాలను అన్నిటిని పేర్లు మార్చి రీడిజైన్లు చేసి కమిషన్ల కోసం కక్కుర్తిపడి కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను



దోచుకుంటుందన్నారు. రైతులారా ప్రజలారా మిమ్మల్ని తప్పుదోవ పట్టించడంకోసమే టిఆర్ఎస్‌పార్టీ కేటీఆర్ చేస్తున్నాడు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రైతుల పక్ష అండగా ఉంటుందని మీరు అధైర్య పడొద్దని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్ వరంగల్ రైతు డిక్లరేషన్ కచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టె కృష్ణమూర్తి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మొహమ్మద్ మహబూబ్ అలీ, గురుకుశివ, మహమ్మద్ జానీ, మేడి శంకరయ్య, మహేశ్వరం అశోక్, నోముల లింగస్వామి,ఐలాపురం సోమయ్య, చిప్పలపల్లి లక్ష్మయ్య, మేడి రాజశేఖర్, మొహమ్మద్ ఇంతియాజ్, మహమ్మద్ రిజ్వాన్, ముహమ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# మునిపంపుల మత్స్య సంఘం అధ్యక్షుడిగా రమేష్

రామన్నపేట, జూలై 12 ప్రభాతవార్త



మునిపంపుల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా రచ్చ రమేష్ ఎన్నికయ్యారు. మండలంలోని మునిపంపుల గ్రామంలో మత్స్య సహకార సంఘం ఎన్నికలు మంగళవారం నిర్వహించారు. వివరాలను ఎన్నికల అధికారి క్రాంతికుమార్ బుధవారం వెల్లడించారు. ప్రధాన కార్యదర్శిగా కార్యదర్శిగా కాయ వెంకటేశం, సహాయ కార్యదర్శిగా లెల్లెల లాలుకుమార్, ఉపాధ్యక్షుడిగా రచ్చ శంకర్, కోశాధికారిగా జోగుల చంద్రయ్య, డైరెక్టర్లుగా తత్తరి నరహరి, జోగుల శ్రీనివాస్, రచ్చ కుమార్, కాయ గణేష్ ఎన్నికయ్యారు.

# సబ్‌స్టేషన్ ముందు కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

డిండి,జూలై 12 ప్రభాతవార్త

ఓటమి భయంతోనే టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై విద్యుత్‌పై చేసిన వ్యాఖ్యలను అధికార (బిఆర్ఎస్) పార్టీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని డిండి మండలం కాంగ్రెస్‌పార్టీ నాయకులు ముడావత్ మల్లేష్ నాయక్ అన్నారు. బిఆర్ఎస్ నాయకుల తీరును నిరసిస్తూ బుధవారం డిండి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన నిర్వహించి సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనలో భాగంగా ఒక్క సమావేశంలో పాల్గొన్నారు. రేవంత్‌రెడ్డి గారు విదేశాలలో సమావేశంలో మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వవద్దని ఎక్కడ అనలేదన్నారు, ఒక ఎకరానికి నీరు పట్టాలంటే ఒక్క గంట కరెంటు ఉంటే చాలు మూడు ఎకరాలకు నీళ్లు పట్టాలంటే మూడు గంటల సమయం పడుతుందన్నారు.కేవలం విద్యుత్ సంస్థ దగ్గర



కమిషన్ కొరకే 24 గంటలు కరెంటు రైతుల పేరుతో వాడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ మండలశాఖ అధ్యక్షులు బల్మూరి లక్ష్మయ్య, మైనార్టీ అధ్యక్షులు పీర్ మొహమ్మద్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జంగ గిరీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోల వెంకటేష్, పొలం లక్ష్మణ్, మూడవత్ సతీష్‌నాయక్, బల్మూరి సాయిబాబు, హరిచంద్, కాశన్న,కృష్ణయ్య, రాములు, జగన్, శివ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తాపడి మహిళ మృతి

మాడ్గులపల్లి, జూలై 12 ప్రభాతవార్త

ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ బోల్తాపడటంతో మహిళ మృతి చెందిన సంఘటన మాడ్గులపల్లి మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మాడ్గులపల్లి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన సింగం సైదులు, జానమ్మ దంతపులు గ్రామ పరిధిలోని గిడ్డంగుల సంస్థ గోదాం సమీపంలో భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. బుధవారం వ్యవసాయం పనులకొరకు దంపతులిద్దరూ వెళ్లి పనిముగించుకొని తిరిగి ట్రాక్టర్‌పై ఇంటికి వస్తుండగా ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడటంతో ట్రాక్టర్‌పై కూర్చున్న సింగం జానమ్మ(30) అక్కడికక్కడే మృతిచెందగా, ఆమె భర్త సింగం సైదులుకి గాయాలయ్యాయి. గిడ్డంగుల సంస్థ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే ఈప్రమాదం జరిగిందని మృతురాలికి నష్టపరిహారం చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్‌చేస్తూ మృతురాలి కుటుంబ సభ్యులు గోదాముముందు టెంట్‌వేసి మృతదేహంతో ఆందోళన నిర్వహించారు. వ్యవసాయ భూమికి వెళ్లే దానికి ఓవైపు గిడ్డంగుల సంస్థ భూమి ఉండటంతో పరిమితికి మించి మట్టిని తరలించడంతో దారి ఇరుకుగా మారడం కారణంగానే ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడటం జరిగిందని ఈవిషయమై పలుమార్లు గోదాం యజమాని దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల నిండుప్రాణం గాల్లో కలిసి పోయిందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మృతురాలికి కుమారుడు, కూతురు ఉన్నారు. సంఘటన స్థలాన్ని చేరుకున్న మాడ్గులపల్లి ఎస్ఐ కైగూరి నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రతా చర్యలు చేపట్టారు.

# భాదిత కుటుంబానికి ఆర్థిక చేయూత

చిట్యాల రూరల్, జూలై 12 ప్రభాతవార్త




చిట్యాల మండలం వెలిమి నేడు గ్రామంలోని 4వ వార్డుకు చెందిన బైకాని రాములు ఇటీవల మృతి చెందారు. బుధవారం మృతుని నివాసంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మకు బిఆర్ఎస్ జిల్లా నాయకుల అంతటి పారిజాత నర్సింహగౌడ్ హాజరై రాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట సింగిల్‌విండో డైరెక్టర్ ఏనుగు రఘుమారెడ్డి, దేవాలయ మాజీ చైర్మన్ గోలి గణేష్, నాయకులు ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు, కర్నాటి అంజిరెడ్డి, దేశబోయిన మల్లేష్, మారగోని యాదయ్య, కర్నాటి మల్లారెడ్డి, మేడబోయిన అంజయ్య, దేశబోయిన భిక్షమయ్య, అంశల సత్యనారాయణ, గోలి మహేష్, చెరుకు నరేష్, కొప్పుల నవీన్, మాస రమేష్, వీరమళ్ల మల్లేష్, దొండ యాదయ్య, మేడి రాజు, ఉమ్మెంతల శివ, రూపని అజిత్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మేడి రత్నమ్మకు ఎమ్మెల్యే ఘననివాళులు

కట్టంగూర్, జూలై 12 ప్రభాతవార్త

ప్రముఖ అంబేద్కర్‌వాది,సీనియర్ నాయకులు మేడి ఇద్దయ్య సతీమణి మేడి రత్నమ్మ అకాలమరణం చెందిన విషయం విదితమే. బుధవారం శ్రీరాంనగర్ కాలనీలో ఆమె చిత్రపటానికి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, గద్దపాటి దానయ్యలతోపాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరై రత్నమ్మకు ఘనంగా నివాళులర్పించి మేడి ఇద్దయ్య, మేడి రమేష్, మేడి విజయ్‌కుమార్, మేడి శ్రీనులతోపాటు కుటుంబసభ్యులను ఓదార్చారు.



## ఘనంగా శీతల పండుగ

తిరుమలగిరి 12 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని ఈదులపర్రె తండాలో బంజారా ఆరాధ్య దైవమైన శీతల పండుగను గిరిజన మహిళలు ఘనంగా నిర్వహించారు. వారి సాంప్రదాయ దుస్తులు ధరించి నృత్యాలు చేస్తూ అలరించారు. ఆషాఢ శ్రావణ మాసం వచ్చిందంటే లంబాడీలు దాటుడు పండుగ అనంతరం శీతల భవానిని పూజించడం ఆనవాయితీగా వస్తుంది. పెద్ద పుషాల కార్తి మొదటి వారంలో ఈ పండుగను నిర్వహించుకుంటారు. మనుషులు, పశువులకు ఏలాంటి అంటు వ్యాధులు రాకుండా శీతల భవాని రక్షిస్తుందని గిరిజనుల విశ్వాసం. గిరిజనుల ఆరాధ్య దైవమైన శీతల పండుగ నిర్వహించే రోజు సెలవుదినంగా ప్రకటించాలని పలువురు గిరిజన నాయకులు కోరారు. ఈ సంవత్సరం వర్షాలు పడి పంటలు పుష్కలంగా పండాలని గిరిజన నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు పరదేష్, కుమార్, నరేష్, రాజు, వినోద్, శ్రావణ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేకి రేవంత్‌రెడ్డి

తిరుమలగిరి సాగర్, జులై 12, ప్రభాతవార్త:



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతు వ్యతిరేకని బీఅర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం తిరుమలగిరి సాగర్ మండలం లోని పలు గ్రామాల్లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీఅర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంట్‌పై రైతుల మీద రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత రైతే రాజుగా పరిగణించి దేశ్యానికి అన్నం పెట్టే విధంగా తయారైన తెలంగాణ రైతాంగాన్ని వంచించే విధంగా మూడు గంటల కరెంటు కావడం, ఉచిత విద్యుత్ వద్దని చెప్పడం రైతాంగాన్ని దెబ్బతీసే విధంగా తక్షణమే తెలంగాణ ప్రజలకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలన్నారు. లేకుంటే తెలంగాణ పల్లెల్లో ఎక్కడ తిరగనియమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఅర్ఎస్ పార్టీ మండల నాయకులు, రైతులు, జిల్లా నాయకులు, గ్రామస్థాయి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

చిలుకూరు, జూన్ 12 ప్రభాతవార్త ;

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కెసీఆర్ ప్రభుత్వం ఘోరంగా విఫల మైనదని ఎఐవైఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి చేపూరి కొండల్ ఆరో పించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామ పక్ష విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా మండలకేంద్రంలో ప్రైవేట్ పాఠశాలలు జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలు బంద్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులుగడుస్తున్న నేటికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళికసదుపాయాలు ప్రభుత్వం వైఫల్యం చేందిందన్నారు. పెండింగ్‌లో ఉన్న 5300 కోట్ల రూపాయల ఫీజ్ రీయింబర్స్మెంట్‌లను వెంటనేవిడుదల చేసి అప్లై చేసుకున్న ప్రతి పేద విద్యార్థికి అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రాధాన కార్యదర్శి టి.నరేష్, రవిబాబా,ప్రవీణ్, ఉదయ్, వేణు, రాజేష్, చరణ్, మణి తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

తిరుమలగిరి 12 ప్రభాతవార్త

ప్రజలను తప్పుదోవ పట్టించడానికి బిఆర్ఎస్ పార్టీ ప్రయత్నిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షడు ఎల్సోజు నరేష్ మాట్లాడుతూ ఉచిత కరెంట్ ఇవ్వడం కాంగ్రెస్ పార్టీకి పేటెంట్ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలకు తప్పుదోవ పట్టించడం వెన్నతో పెట్టిన విద్య అని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయంతో గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని ప్రజలు నమ్మొద్దని అన్నారు. హామీలు ఇచ్చి మోసం చేయడం కెసిఆర్‌కే సాధ్యమన్నారు. విద్యుత్ కొనుగోలులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్న మాటలను బిఆర్ఎస్ పార్టీ వక్రీకరించి కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తుందని చెప్పారు. ఉచిత కరెంట్, రైతుల రుణమాఫీ ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ కాదా అని వారు అన్నారు. ప్రాజెక్టుల పేరుతో సిఎం కెసిఆర్ భూమిని తీసుకోని పరిహారం ఇవ్వడం లేదని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, తుంగతుర్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మెన్ హాఫీజ్, కాంగ్రెస్ మండల నాయకులు రామోజీ, అబ్బాస్, సజ్జన్, శ్రీను, నరేష్, లింగయ్య, వీరేష్, రాకేష్, గణేష్, వంశీ, యశ్వంత్, మహేష్, సంతోష్, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నాయకుల ధర్నా

తిరుమలగిరి సాగర్, జులై 12, ప్రభాతవార్త:



సీఎం కేసీఅర్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలను 60 వేల కోట్ల రూపాయల అప్పుల్లో ముంచుట మోసాలకు నిరసనగా తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ నాయకులు ధర్నా చేశారు. అనంతరం మెయిన్ సెంటర్‌లో సీఎం కేసీఅర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బుధవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అదేశానుసారం కాంగ్రెస్ రాష్ట్ర యువ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి అధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, వైఎస్అర్ హయాంలో ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాం గ్రెస్‌దేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో కేసీఅర్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ అని చెప్పి కోతలు పెట్టి నాణ్యమైన కరెంట్ కనీసం 10 గంటలు కూడా ఇవ్వడం లేదని వారు అవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శాగం పెద్దిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భద్రినాయక్, మండల యూత్ అధ్యక్షులు అనుముల అంజి, సర్పంచ్ పాపిరెడ్డి, హచ్చు నాయక్, పాండునాయక్ బద్దెల వెంకన్న, హరినాయక్, సాయి, శ్రీనునాయక్, సర్దార్‌నాయక్, తారాసింగ్‌నాయక్, శ్రీరాములు, లింగారెడ్డి, నాగేందర్‌నాయక్, మోతీనాయక్, లక్ష్మణ్‌నాయక్, బోజ్యానాయక్, మంగ్తానాయక్, దేవుసింగ్‌నాయక్, సురేష్, రమేష్ తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసి చెక్కు అందజేత

బీబీనగర్, జూలై 12 ప్రభాతవార్త

వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.5 లక్షల చెకున్నఉ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చేతుల మీదుగా బుధవారం కొండమడుగు గ్రామానికి చెందిన ఎర్కలి భాస్కర్ అందు కున్నారు. బాధితుడికి వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసి చెక్కును అందించడంతో పాటు ఇక ముందు అన్ని విధాలుగా ఆదుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్, వాకిటి సత్యనారాయణరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పంజాల రమేష్, చిన్నగల్ల అశోక్, మెల్గరం పాండు, ఆడెపు ఆంజ నేయులు, గాండ్ల బాలరాజు, కడెం కుమార్, చిన్నగల్ల శంకర్, దుర్గా ప్రసాద్ తదితరులున్నారు.

## గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి భూమిపూజ

మాడ్గులపల్లి, జులై 12 ప్రభాతవార్త



మండలంలోని నారాయణపురం గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టనున్న గ్రామ పంచాయితీ కార్యాలయం పనులను బుధవారం జడ్పిటిసి పుల్లెంల సైదులు భూమిపూజ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ సర్పంచ్ ఆవుల అనితవెంకన్న, వార్డు సభ్యులు తవిటి సైదులు, తవిటి లక్ష్మణ్; బిఆర్ఎస్ నాయకులు వెల్దండ సత్తిరెడ్డి, ఆవుల వెంకన్న, గ్రామ కార్యదర్శి శ్రవణ్‌రెడ్డి, ఆలంపల్లి సైదులు, తవిటి నరహరి, తండ లక్ష్మయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయానికి కోమటిరెడ్డి విరాళం

తిరుమలగిరి 12 ప్రభాతవార్త



తిరుమలగిరి మండలంలోని కన్నారెడ్డి కుంట తండా గ్రామంలో ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రూ.50,116 విరాళం అందజేశారు. గిరిజన సంఘ నాయకులు ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన గ్రామ దేవత ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందించాలని అడగగానే తన వంతు సహకారాన్ని అందజేసిన ఎంపి కోమటిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు గుండెపురి ఎంపిటిసి జమ్మిలాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గిరిధర్‌రెడ్డి, నాయకులు సైదా నాయక్, మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, భగవాన్, నిమ్మ, బావుసింగ్, లింగా, బాలు, సైదా, ప్రవీణ్ తదితరులు పాల్గొని ఎంపికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

తిరుమలగిరి 12 ప్రభాతవార్త



డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు పండ్లు, బ్రెడ్లు, మొలకలు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు మంద పద్మారెడ్డి మాట్లాడుతూ నేడు జాతీయ పేపర్ బ్యాగుల దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ కవర్లను వాడొద్దని పేపర్, క్లాత్ బ్యాగులను వాడాలని అన్నారు. సిహెచ్ఓ బిచ్చునాయక్ మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణ గురించి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య, కోశాధికారి డాక్టర్ సురేష్‌కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు ఇమ్మడి వెంకటేశ్వర్లు, రామచంద్రన్‌గౌడ్, లక్ష్మణ్, నాగచారి, గిరిగౌడ్, గుండా బాస్కర్, అయిత శ్రీనివ్ తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల పథకంపై జిల్లా కలెక్టర్ సమీక్ష

## పునరావాస చర్యలను వేగవంతం చేయాలి

## నల్లగొండ జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి



డిండి, జూలై 12 (ప్రభాతవార్త) : నల్లగొండ జిల్లాలో దేవరకొండ నియోజకవర్గపరిధిలో చేపట్టిన నీటి పారుదల ప్రాజెక్టులు,లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు సంబంధించి భూసేకరణ,నష్ట పరిహారం చెల్లింపు,ఆర్ అండ్ ఆర్ కింద పునరావాస చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌క్రిష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిండి ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన రిజర్వాయర్ల నిర్మాణ భూనిర్వాసితులు, ఏ.యం.ఆర్.పి.ప్రాజెక్ట్‌ల సంబంధించి భూసేకరణ,నిర్వాసితులకు చెల్లింపు,పునరావాస చర్యలు ప్రగతిపై అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు,ఇరిగేషన్,రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రాజెక్ట్‌ల వారీగా సమీక్షించారు.డిండి ఎత్తిపోతల పథకం కింద నిర్మాణం చేస్తున్న సింగరాజుపల్లి,గొట్టిముక్కల, డిండి మెయిన్‌కెనాల్,ఏ.యం.ఆర్.పి కింద డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్,పెండ్లిపాకల రిజర్వాయర్ నిర్వాసితులకు భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపు, పెద్దగట్టు,కంభాలపల్లి,పోగిళ్ల,అంబాభవాని,అక్కంపల్లిలిఫ్ట్ ఇరిగేషన్ పనుల భూసేకరణపై సమీక్షించారు.పెండ్లిపాకల రిజర్వాయర్ కింద ముంపునకు గురయ్యే గుడితండా,హర్యాతండా, కారోబార్ తండా,పత్యాతండా,డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద ముంపునకు గురయ్యే నక్కలగండితండా నిర్వాసిత గ్రామాలకు సంబంధించి పునరావాస ప్రక్రియపై కూడా కలెక్టర్ సమీక్షించారు.పునరావాసకాలనీలలో లేఅవుట్ పూర్తి చేసి మౌలిక వసతులు పునరావాస కాలనీలలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.



# బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా : ఎమ్మెల్యే చిరుమర్తి



కట్టంగూర్, జూలై 12 (ప్రభాతవార్త) : బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు అందించే బీమా సౌకర్యం వారి కుటుంబాలకు ఖరోసానిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు.ఇటీవల ప్రమాదా బారినపడి మరణించిన కట్టంగూర్ మండలం పిట్టంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త సిల్వేరు యాదగిరి కుటుంబానికి బిఆర్ఎస్ ప్రమాద బీమాకు సంబంధించిన రూ.2లక్షల విలువైన చెక్కును ఎమ్మెల్యే చిరుమర్తి చేతులమీదుగా అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణలో పార్టీ కార్యకర్తలకు అండగా ఉండేది కేవలం బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనన్నారు. కార్యకర్తలు ప్రమాదవశాత్తు మృతిచెందితే వారి కుటుంబాలకు బాసటగా నిలవాలనే లక్ష్యంతో సీఎం కెసిఆర్ గారు ప్రమాద బీమా సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో పిట్టంపల్లి సర్పంచి పనస సైదులు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాషా, గ్రామశాఖ అధ్యక్షులు చీర రవికుమార్,ఉపసర్పంచి గుండమల్ల సుమలతరామస్వామి,నల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం మనవడు ఒక్కపూట హాస్టల్లో భోజనం చేయాలి



- అప్పుడే హాస్టల్‌లో ఉన్న సమస్యలు తెలుస్తాయి
- ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్న సంక్షేమ హస్టళ్ళు .. ఏబీవీపీ

భువనగిరి, (ప్రభాతవార్త) : ముఖ్యమంత్రి మనుమడు హిమాన్షు తినే ఆహారం హాస్టల్ విద్యార్థులు తింటున్నారని రాష్ట్ర ముఖ్యమంత్రిపేర్కొనడం శోచనీయమని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్‌కుమార్, యాదాద్రి జిల్లా ఏబీవీపీ విద్యార్థి సంఘ కన్వీనర్ బోడ బుచ్చిబాబు, నల్గొండ విభాగ్ ఎస్.ఎఫ్.డీ.కన్వీనర్ సామల సాయికుమార్‌లు అన్నారు. సీఎం మనవడిని ఒక్క పూట యాదాద్రి జిల్లాలోని సంక్షేమ హస్టల్స్‌లో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని, పక్క భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతూ ఎండకి ఎండి వానకు తడుస్తూ హస్టల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యార్థులకు సన్న బియ్యం ఇస్తున్నామని ప్రకటించుకుంటున్న ప్రభుత్వం ముక్కిపోయిన పరుగులు పడ్డదొడ్డు బియ్యాన్ని సరఫరాచ ఏస్తూ విద్యార్థుల ఆరోగ్యాన్ని అనారోగ్యం పాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వమని విద్యార్థి నాయకులు విమర్శించారు. కాస్మోటిక్ చార్జీలు సరైన సమయం రాకపోగా సరిపోకపోవడంతో ఇబ్బందులు గురవుతున్నారని వండుతున్న భోజనం కూరగాయలు సరిగ్గా లేక కల్తీ ఆహారం తీసుకుంటున్నామని విద్యార్థులే పలుసార్లు జిల్లా స్థాయి అధికారులు ఫిర్యాదు చేశారని తెలిపారు. వంట సిబ్బంది సరిగా లేకపోవడంతో స్వీపర్ల సమస్య వార్డెన్లు ఇష్టానుసారంగా విధులు నిర్వహించడం ద్వారా హాస్టల్లో విద్యార్థులు సమస్యలను ఎదుర్కొంటున్నారని ఏబీవీపీ నాయకులు అన్నారు. తక్షణమే ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని శాశ్వతంగా భవనాల నిర్మించాలని సన్నబియ్యాన్ని సరఫరా చేసి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించి కాస్మోటిక్ చార్జీలను పెంచాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు.

# బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వెంకట్‌రెడ్డి

ఆత్మకూర్‌ఎస్, జూలై 12, (ప్రభాతవార్త): ఆత్మకూర్‌ఎస్ మండల ఎస్ఐగా వెంకటరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. హుజూర్‌నగర్ పట్టణ ఎస్ఐగా పనిచేసిన వెంకటరెడ్డి ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో బాగంగా ఆత్మకూర్ మండలానికి బదిలీ అయ్యారు. ఆత్మకూర్ మండలంలో గత ఏడాదిన్నర కాలంగా పనిచేసిన ఎస్ఐ యాదవెందర్ రెడ్డి జిల్లా సీపీఓ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వెంకటరెడ్డి వ్రా టాల్లా డ్ు తా మండలంలో శాంతిభద్రల పరిరక్షణ కోసం ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీలు అందరూ సహకరించాలని వారు కోరారు.



# రూ.30లక్షల సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



నేరేడుచర్లటౌన్ జూలై 12 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని 13వ వార్డులో డిఎంఎఫ్‌టి నిధులతో రూ.10లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు, 8వ వార్డులో ఎఫ్‌డిఎఫ్ నిధులతో కోట్లగడ్డ నుండి పాత నేరేడుచర్ల వరకు రూ.20లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు బుధవారం మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్‌పర్సన్ శ్రీలతారెడ్డిలు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, చెరువు సంఘం చైర్మన్ యామిని వీరయ్య, కౌన్సిలర్ తాళ్లూరి సాయి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సులువ యాదగిరి, కాశీనాద్, ఇంజమూరు మల్లయ్య, అమరవరపు భరత్, రాజేష్, కడమంచి జాన్ తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడొద్దు అండగా ఉంటాం

## సీఎల్పీ మాజీనేత జానారెడ్డి



త్రిపురారం,12జులై,(ప్రభాతవార్త) : మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు కాసిరెడ్డి నరేష్ అనారోగ్యానికి గురవ్వడంతో ఆయనను బుధవారం సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్యంపై ఆరా తీసి,వైద్యుల సలహామేరకు నడుచుకోవాలని ,అనారోగ్య సమస్యలు లెక్కచేయకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు.పార్టీకి కార్యకర్తలే అండ అని,వారి యోగ క్షేమాలు,బాగోగులు చూసుకోవాల్సిన బాధ్యత నాయకులపై ఉందని,స్థానిక నాయకులు దీనిపై దృష్టి పెట్టి ఆపద సమయంలో అండగా ఉండాలని అన్నారు.ఆయన వెంట బ్లాక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ బాస్కర్ నాయక్, ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి,అమరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, ఈవిఎంలు పని తీరు పై ప్రజలకు అపోహలు వద్దు జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్



సూర్యాపేట,టౌన్ జులై 12, (ప్రభాతవార్త) : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, ఈవిఎంలు, వివి ప్యాట్స్ ల పని తీరు పై ప్రజలకు అపోహలు తొలగించి అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ప్రదర్శన కేంద్రాన్ని జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావు, జిల్లా అదనపు కలెక్టర్లు పాటిల్ హేమంత్ కేశవ్, యస్. మోహన్ రావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఓటర్లకు అవగాహన కల్పించేందుకు ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ రోజున ఏ విధంగా ఓటు వేయాలో ఓటు వేసిన తర్వాత వేసిన ఓటు కరెక్టుగా నమోదు కాబడినదా లేదా వివి ప్యాట్స్ నందు పరిశీలించుకుని నివృత్తి చేసుకునే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాక్ పోల్ నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు ఈవీఎం, వివి ప్యాట్స్ పనితీరుపై తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, ఎలక్షన్ నోడల్ అధికారులు అవగాహన కేంద్రంలో మాక్ పోలింగ్ లో తమ ఓటును వేసి పరిశీలించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి పద్మారావు, ఎఐ శ్రీదేవి , ఎలక్షన్ అధికారులు పార్టీల ప్రజా ప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయంలో దేశానికి రోల్ మోడల్ తెలంగాణ



## రైతులపై కాంగ్రెస్ కక్ష్యకట్టింది

### బిఆర్ఎస్‌లో ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**కొండమల్లేపల్లి, జులై 12 ప్రభాతవార్త :** తెలంగాణ సిఎం కెసిఆర్ నేతృత్వంలో రైతులకు ఉచితంగా 24గంటల కరెంటు ఇస్తుంటే 3గంటలు ఉచిత విద్యుత్ చాలు అంటూ అమెరికాలో ఎన్ఆర్ఐ మీట్ అండ్ గ్రీట్‌లో టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ మండిపడ్డారు. రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ తెలంగాణ టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి అమెరికాలో చేసిన ప్రకటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపుమేరకు కొండమల్లేపల్లి పట్టణంలో నిరసన వ్యక్తం చేస్తూ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను పార్టీ శ్రేణులతో కలిసి రవీంద్రకుమార్ దగ్ధం చేశారు. ఈసందర్భంగా రవీంద్రకుమార్‌మాట్లాడుతూ అన్నంపెట్టే రైతు దేశానికి వెన్నముక అన్నారు. సిఎం కెసిఆర్ స్వయంగా రైతు కాబట్టే రైతుల గురించి ఆలోచించారన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రైతులను పట్టించుకోలేదని, పైగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న పార్టీలు వ్యవసాయం, రైతులను చులకనగా చూస్తున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ రైతు ఉన్నతికి రైతు బంధు, రైతు భీమా పథకాలు ప్రవేశపెట్టారన్నారు. రైతు పంట పండించుకోవడానికి ఉచిత కరెంటు ఇస్తే అది తప్పా అని అన్నారు. కరెంటు 3గంటలు ఇస్తే సరిపోతుందా..రేవంత్‌రెడ్డి అని అడిగారు. రైతులు అన్ని గమనిస్తున్నారని ఆయన తెలిపారు. సరైన సమయానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. వడ్లు కొనేందుకు రాజకీయం, వడ్లు తడిస్తే రాజకీయం, తడిసిన వడ్లు కొంటే రాజకీయం, కొన్న వడ్లకు పైసలు ఇచ్చే కాడ రాజకీయం అని ఆయన గుర్తుచేశారు. ఇన్ని రాజకీయాలు చేసేది కాంగ్రెస్, బిజెపి పార్టీలేనన్నారు. ఏరాజకీయం లేకుండా రైతులుకు న్యాయం జరగాలన్నా తపనతో పథకాలు అమలు చేస్తున్న నాయకుడు సిఎం కెసిఆర్ అన్నారు. అబ్ కీ బార్..కిసాన్ సర్కార్ అని నినదిస్తూ, రైతుల తరపున నిలదీస్తున్న ఏకైక నేత కెసిఆర్ అని అన్నారు. రైతులు సిఎం కెసిఆర్‌ని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారన్నారు. ఒక వైపు బిజెపి వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని అంటుంటే, మరోవైపు కాంగ్రెస్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వద్దు అని రైతుల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తెలంగాణ రైతులు ఎదగాలని 24గంటల ఉచిత విద్యుత్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పాలనతో అప్పుల బాధతో అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్న దుస్థితి ఉంది. ఇప్పుడు స్వరాష్ట్రంలో రైతులు వ్యవసాయాన్ని పండుగలా చేసుకుంటున్నారన్నారు. మొదటి నుంచి కాంగ్రెస్‌కు రైతులంటే చిన్నచూపే, మొన్న ధరణి వద్దన్నారు, ఇప్పుడు వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరఫరా సరిపోతుందని అంటున్నారన్నారు. తెలంగాణలో పచ్చదనం చూసి రేవంత్‌రెడ్డి కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారన్నారు. రైతుబంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్, కాళేశ్వరం, మిషన్ కాకతీయ ఇలా పలు రకాల రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, బిఆర్ఎస్‌పార్టీ ఎస్‌టి సెల్ రాష్ట్ర నాయకులు నేనావత్ రాంబాబు నాయక్, పట్టణ అధ్యక్షుడు ఎలిమినేటి సాయి, కొండమల్లేపల్లి ఉపసర్పంచ్ గంధం సురేష్; బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులసీరాం, నేనావత్ శంకర్ నాయక్, రావుల సత్యనారాయణ, రావుల వెంకటయ్య, వస్కుల కాశయ్య, వస్కుల శ్రీను, రమావత్ రాములు, రమావత్ లాలూ నాయక్, భద్రు, రూప్ల, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ సిఐగా రాజశేఖర్, ఎస్ఐగా సుధీర్‌కుమార్‌లు బాధ్యతలు స్వీకరణ



**నకిరేకల్, జూలై 12 ప్రభాతవార్త :** నకిరేకల్ టౌన్ సిఐగా పి.రాజశేఖర్, ఎస్ఐగా పి.సుధీర్‌కుమార్‌లు గురువారం బాధ్యతలు స్వీకరించారు. నకిరేకల్ సిఐగా బాధ్యతలు నిర్వహించిన వెంకటయ్య హైదరాబాద్‌కు, ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించిన శంకర్ నల్లగొండ ఏఆర్‌కు బదిలీపై వెళ్ళగా, వికారాబాద్ నుంచి సిఐగా పి.రాజశేఖర్, మిర్యాలగూడ 1-టౌన్ నుండి ఎస్ఐగా పి.సుధీర్‌కుమార్‌లు బదిలీపై నకిరేకల్‌కు వచ్చారు.

# ఎమ్మెల్యే చిరుమర్తిని కలిసిన మాయిని కవిత



**చిట్యాల రూరల్, జూలై 12 ప్రభాతవార్త**

చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని నల్లగొండ - రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార యూనియన్ మదర్ డెయిరీ చైర్మన్ ఆ గ్రామానికి చెందిన మాయిని కవత ఈశ్వరయ్య ఇటీవల ఎన్నికయ్యారు. ఈ మేరకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను నార్కెట్‌పల్లిలోని ఎమె ్మల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆమెను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొలను వెంకటేష్‌గౌడ్, మర్ల రాంరెడ్డి, సర్పంచ్ రత్నం పుష ్పమ్మ నర్సి ంహ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల అయిల య్య, ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు మారగోని శివశంకర్‌గౌడ్, దేవాలయ చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్, మాజీ ఎంపిటిసి కొయగూర నర్సి ంహ, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు భీమిడి చిన్నవెంకటరెడ్డి, ఉపసర్పంచ్ బాతరాజు రవీందర్, వార్డు సభ్యులు బుస్సు లింగస్వామి, నాయకులు కుంభం భాషయ్య, బొడిగె రవీందర్, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి బొడిగె సాయికుమార్‌గౌడ్, బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి బొడిగె ప్రభాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వం కృషి

## నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## ఎంఎల్ఎ రమావత్ రవీంద్రకుమార్

### రూ.69.90లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

**కొండమల్లేపల్లి, జులై 12 ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు, నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మన ఊరు-మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమం కొండమల్లేపల్లి కోల్ముంతల్ పహాడ్ రముని గుండ్ల తండా గ్రామాలలో రూ.69.90లక్షల అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి వర్గాన్ని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమని ఆయన తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు. తాండాలను, ఆవాసాలను గ్రామ పంచాయితీలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌ది అని ఆయన తెలిపారు. పోడు భూముల సమస్యలు పరిష్కరించి పట్టాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌ది అని తెలిపారు. పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. విదేశీ ఉన్నత చదువుల కోసం అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ ద్వారా ప్రభుత్వం రూ.20లక్షలు అందిస్తుందని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమం కోసం



ప్రభుత్వం అందజేస్తున్న రైతు బంధు, రైతు బీమా, 24గంటల ఉచిత విద్యుత్ పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. పేదింటి ఆడబిడ్డల పెండ్లికోసం కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందజేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాలను పెంచేందుకు కెసిఆర్ కిట్స్ అందజేస్తుదని అన్నారు. నిరుపేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి,రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రూనాయక్, సర్పంచులు రవి, రమావత్ అరుణసక్రునాయక్, స్థానిక ఎంపిటిసి రాణి, బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తులసీరాం, రమావత్ లాలూనాయక్, బొడ్డుపల్లి కృష్ణ, రమావత్ బాలు, దామోదర్, రాంబాబు, ఎల్లయ్య, యాదగిరి, చంద్రయ్య, రాజు, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై.. బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

**మిర్యాలగూడ క్రైం, జూలై 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజా సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ అహర్నిశలు ఎంతో కృషి చేస్తున్నారని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని పలువార్డుల నుండి 350మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థ పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతుందని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుండి కార్యకర్తలు, నేతలు బిఆర్ఎస్‌పార్టీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో సామాజికవేత్త రియాజ్, ఎండి ముబీన్, బషీర్, రిజ్వాన్, సల్మాన్‌ఖాన్, సయ్యద్ నసీర్, యాసిన్, గౌస్, ముజ్జు, ఇమ్రాన్, యూసుఫ్, ఇస్మాయిల్, సోఫిన్, నాగుల్‌లున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, యువనేత, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, మున్సిపల్ వైస్‌చైర్మన్ కోటేశ్వర్‌రావు, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు బంటు రమేష్, ఇలియాస్, వజ్రంతో పాటు బారెడ్డి అశోక్‌రెడ్డి, రవీందర్‌నాయక్, బిఆర్ఎస్‌వి రాష్ట్రకార్యదర్శి ఎండి షోయబ్, గయాజ్, ఇమ్రాన్, చిన్నం రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ వ్యాఖ్యలకు నిరసన దిష్టిబొమ్మ దగ్ధం

## -మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

*మిర్యాలగూడ రూరల్, జూలై 12 ప్రభాతవార్త*

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతు వ్యతిరేక అని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. వ్యవసాయం, రైతుల పట్ల రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు బుధవారం మిర్యాలగూడ రైతువేదిక నుంచి రాజీవ్ చౌక్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, చిట్టిబాబునాయక్, బంటు శ్రీనివాస్, వెలిశెట్టి రామకృష్ణ, మట్టపల్లి సైదులుయాదవ్, సర్పంచులు పాశం నర్సింహ్మారెడ్డి, భోగబోయిన



రాజుయాదవ్, మంగ్యానాయక్, సుజాతరమణ, బారెడ్డి అశోక్‌రెడ్డి, దొండ రామరాజుయాదవ్, నాయకులు ఏడుకొండలు, ఎండి షోయబ్, జెట్టి లింగయ్య, చిర్ర మల్లేష్‌యాదవ్, గంటా శ్రావణ్‌రెడ్డి, మట్టపల్లి చంద్రశేఖర్‌గౌడ్, నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.




## విద్యాసంస్థల బంద్ విజయవంతం

*నార్కట్‌పల్లి,జులై 12 ప్రభాతవార్త*

రాష్ట్రంలో కేసార్ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకుల పిలుపుమేరకు నిర్వహించిన విద్యాసంస్థల బంద్‌జయప్రదం అయ్యిందని ఎస్‌ఎఫ్‌ఎస్‌ఐ డివిజన్ కార్యదర్శి ఆయనగంటి గోపనాథ్ అన్నారు.రాష్ట్ర పాలనలో విద్యారంగం నాశనమైపోయిందని ఆయన తవ్రంగా ఆక్షేపించారు.ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడం వలన దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పేద ప్రజల ముక్కుపిండి వసూలు ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయానలి, నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఎస్‌ఐ మండల కార్యదర్శి తన్వీర్, వంశీ, శివ, రాకేష్, శ్రీధర్, శివ, రాము తదితరులు పాల్గొన్నారు.

# -ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

## 46మంది హిజ్రాల బైండోవర్

### ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్

*మిర్యాలగూడ క్రైం, జూలై 12 ప్రభాతవార్త*

పట్టణంలోని ఒన్‌టౌన్ స్టేషన్లో మంగళవారం ఇరువర్గాలకు చెందిన హిజ్రాల గొడవ విషయంలో ఒన్‌టౌన్ పోలీసులు చర్యలు చేపట్టారు. నందిని, బాలమ్మ వర్గాలకు చెందిన 46మంది హిజ్రాలపై 107 క్రింద కేసు నమోదు చేసి తహాశీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. వారికి ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ హిజ్రాలు శుభకార్యాలు, నూతన వ్యాపారాల ఓపెనింగ్‌లో బిక్షాటన పేరుతో డబ్బుల వసూలుకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గోడలపై ఫంక్షన్‌హాల్స్ వద్ద వర్గాల పేర్లు రాసి ఉంచిన



చర్యలు తీసుకుంటామన్నారు. రోజు బలవంతపు వసూలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అలా చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. అడిగిన వెంటనే డబ్బులు ఇవ్వవద్దని, డబ్బులు ఇచ్చిన శిక్షార్హులు అని చెప్పారు. ఎవరైనా హిజ్రాలు డబ్బుల కోసం బలవంతం చేస్తే 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని వెంటనే చర్యలు తీసుకుమంటూన్నారు. ఎస్‌లు శ్రీనునాయక్, శివతేజ్‌లున్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం

*మిర్యాలగూడ క్రైం, జూలై 12 ప్రభాతవార్త*

విద్యారంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఐక్య విద్యార్థి కార్యాచరణ కమిటి అధ్వర్యంలో బుధవారం చేట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా నాయకులు పరంగి రాము, సైదానాయక్, కాశీ, లింగానాయక్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో కేజీటూ పిజి ఉచిత విద్య అందించి, పెండింగ్ స్కాలర్స్ విడుదల చేయాలని, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడంతో పాటు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. అదే విధంగా విద్యారంగంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక పోస్టులను



తక్షణమే భర్తీ చేయాలన్నారు. సరిపడా నిధులు కేటాయించి పాఠశాలలు, కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనునాయక్, జగన్, సుమాన్, అకాష్ పాల్గొన్నారు.

## యాదవ యుద్ధభేరి సమావేశాన్ని విజయవంతం చేయండి

*ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ :*



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న యాదవులకు 22 ఎమ్మెల్యే సీట్లు 7ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలని అన్ని పార్టీలను కోరుతూ అగస్టు 13న హైద్రాబాద్‌లో యాదవ యుద్ధభేరి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు యాదవ విద్యావంతులు వేదిక రాష్ట్ర కన్వీనర్ చలకాని వెంకట్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం నల్లగొండలో యాదవ సంఘం భవనంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో యాదవులు వెనుకబడి ఉన్నారని వారికి ఉచిత పథకాలు కాకుండా ఉపాధి అవకాశాలు కల్పించాలని యాదవ కార్పొరేషన్ ఏర్పాటుచేసి రాష్ట్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. అదేవిధంగా కులగనన చేపట్టి జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. తెలంగాణ రెండో అతిపెద్ద జాతరగా పేరుగాంచిన దురాజ్పల్లి లింగమంతులు స్వామి పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలని అన్నారు. యాదవులను గుర్తించిన రాజకీయ పార్టీల వారికే వచ్చే ఎన్నికల్లో మద్దతిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సమన్వయ సమితి అధ్యక్షులు యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు ఈరటి బాలరాజు యాదవ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు గోవర్ధన్‌యాదవ్, పిల్లిరామరాజు యాదవ్, అల్లివేణు యాదవ్, ఎల్.వి. యాదవ్, సుభాష్ యాదవ్, కె. పర్వతాలు, వంగూరు నారాయణ యాదవ్, పరమేష్ యాదవ్, మద్ది శ్రీనివాస్, చందు వంశీ యాదవ్, గోగుల శ్రీనివాస్‌యాదవ్, చల్లకోటేష్ యాదవ్, దాసరి సాయి, కునుకుంట్ల రాజుయాదవ్, వెంకన్న యాదవ్, పాల్గొన్నారు.

## రెండవ విడత గొర్రెలు పంపిణీ

*సూర్యాపేట రూరల్, జూలై 12 ప్రభాతవార్త*

రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో 18 మంది లబ్దిదారులకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులకు రూ. 31.50 లక్షలు విలువ గల గొర్రెలు పంపిణీ చేశారు. ప్రభుత్వం 70 శాతం సబ్సిడీతో, 25 శాతం లబ్దిదారుని వాటాతో గొర్రెలను లబ్దిదారుని వాటాతో గొ ర్రెలను లబ్దిదారులకు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. మాంసం ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఉందని, తెలంగాణ రాష్ట్రం మాంసం దిగుమతి నుండి ఎగుమతి చేసే స్థాయికి ఎదగబోతుందన్నారు. గొర్ల కాపరులుగా గొర్రెలను మంచిగా పెంచి వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఈ పథకాన్ని



ప్రవేశపెట్టారని తెలిపారు. గొర్రెల కాపరులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రవీందర్‌రెడ్డి, జడ్పీటీసి జీడి భిక్షం, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్పష్టమైన ఓటర్ జాబితా రూపొందించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ :*

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహణకు ఆరోగ్యకరమైన,స్పష్టమైన ఓటర్ జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలో 1747 పోలింగ్ బూత్‌ల పరిధిలో ఓటర్ నమోదుకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఓటర్లను ఇంటింటి సర్వే ద్వారా విచారణ చేసి ఓటర్‌గా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాల వయస్సు అర్హులైన ఓటర్‌లు ఓటర్ జాబితాలో తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బుధవారం ఎన్నికల నోడల్ అధికారులు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, బిఎల్‌ఓలు, సూపర్‌వైజర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాలో చేరికలు, తొలగింపులు, మార్పులు, చేర్పులుపై దరఖాస్తులు పరిష్కారంపై మండలాల వారిగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గత మే 25 నుండి ఈనెల 23 వరకు ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు ఎన్నికలు సంఘం నిర్ణయించిందని అన్నారు. ఈనెల 27న ఈఆర్‌ఓ నెట్ క్లోజ్ అవుతుందని ఓటర్ నమోదు, మార్పులు, చేర్పులు తొలగింపులు ఇంటింటి సర్వే చేసి విచారించి పిదప కారణాలు తెలుపుతూ పక్కగా దరఖాస్తులు పరిష్కరించి ఓటర్ జాబితాలో నమోదు చేస్తూ ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని అన్నారు. మరణ ధృవీకరణ పత్రం విచారించి జాబితాలో మరణించిన, డూప్లికేట్ ఓటర్ పేర్లు తొలగించాలని, ఈ సందర్భంగా గతంలో తొలగించిన వారి పేర్లు మరో మారు క్షేత్రస్థాయిలో పరిశీలించి పొరపాటుగా తొలగించినట్లయితే తిరగి పారం 6 ద్వారా ఎన్రోల్ చేయాలన్నారు. ఒకే ఇంటినెంబరుపై 6 ఓటర్లకన్నా ఎక్కువగా ఉంటే పరిశీలించి అడ్రస్ తప్పు ఉంటే ఫారం 8 ద్వారా మార్పులు, చేర్పులు చేయాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్నా వివిధ ఫారాలను ఏఈఆర్‌ఓలు, సూపర్వేజర్లు పరిశీలించి అప్‌లోడ్ చేయాలన్నారు. ఫారం 6,7,8 అన్ని కూడా యాప్‌లో నమోదు చేయాలని అన్నారు. దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్‌లు డేటా తీసుకొని నమోదు అయ్యారా లేదా పరిశీలించి నమోదు, మార్కింగ్ చేయాలని అన్నారు. జిల్లా నోడల్ అధికారులు నియోజకవర్గ మండల ప్రత్యేక అధికారులు, తహాశీల్దార్‌లు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ట్రాన్స్ జెండర్ అసోసియేషన్, పెన్షనర్ డేటా తీసుకొని ఓటర్ జాబితాలో లేకుంటే నమోదు చేయాలని అన్నారు. జెండర్ నిష్పత్తి 18 సంవత్సరాలు నిండిన ఓటర్‌లను అందరినీ ఓటర్ జాబితాలో చేర్పించాలని అన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు, అధనపు ఎస్‌పి కెఆర్‌కె ప్రసాద్‌రావు, ఆర్‌డిఓలు తహాశీల్దార్, బిఎల్‌ఓలు, సూపర్వేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

## పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు,

*సూర్యాపేట,జులై 12,ప్రభాతవార్త:*

పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జమ్మిగడ్డ లోని సబ్ స్టేషన్ ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన అనంతరం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యం.డి.అంజద్ అలి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్ గార్లు మాట్లాడుతూ 9 సంవత్సరాలలో విద్యుత్ సంస్థలను 60 వేల కోట్ల అప్పులో ముంచి తన అవినీతిని బలిపెట్టిన ఘనుడు కెసిఆర్ అని రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తుంది.12 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదన్న విషయం ఏ సబ్ స్టేషన్ కు వెళ్లినా తెలుస్తుంది అన్నారు.రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని అధికారంలోకి వచ్చావ్ ఎప్పటిలాగే నువ్వు మాట తప్పడంతో, వడ్డీలు పెరిగి, రుణం చెల్లించలేని రైతుల భూములను బ్యాంకు అధికారులు జప్తు చేస్తున్నారు. రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నెరవేర్చేవరకు ఆగదు కాంగ్రెస్ పోరాటం చేస్తుదన్నారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల—ారీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు రుద్రంగి రవి,నాగుల వాసు,అక్కేనపల్లి జానయ్య,పిడమర్తి



మల్లయ్య, జిల్లా కాంగ్రెస్ సేవాదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం,పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ యలగందుల సాయినేత, జిల్లా జవహర్ బాల మంచ్ చీఫ్ భూక్య శివ నాయక్, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షుడు పిడమర్తి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇబ్రార్ అహ్మద్, రెడ్ హౌస్ ఇంచార్జి నరేందర్ నాయుడు, యువజన కాంగ్రెస్ నాయకులు చెంచల నిఖిల్,గుణగంటి సైదులు,గోలి రాంరెడ్డి, నెలపట్ల రాజ్ గోపాల్,యుగంధర్,కుడిమాల మహేష్,సోమగాని పృథ్వి, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అల్పాహారం అందజేయడం అభినందనీయం

*సూర్యాపేట,జులై 12, ప్రభాతవార్త:*

జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో 365 రోజులపాటు అల్పాహార కార్యక్రమంముఖ్య అతిథిగా పాల్గొన్న వాసవి సుధాకర్ విజియన్ క్లబ్ అధ్యక్షురాలు సోమా పద్మ, సోమ రత్నకుమారిప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు, రోగుల బంధువులకు 365 రోజులపాటు అల్పాహారం అందజేయడం అభినందనీయమని వాసవి సుధాకర్ విజియన్ క్లబ్ అధ్యక్షురాలు సోమ పద్మ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార కార్యక్రమం 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త సోమ మురళిమోహన్ రత్న కుమారి ల కుమార్తె భవిరిశెట్టి సంయుక్త పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన అల్పాహార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా పేద ప్రజలు వైద్యం నిమిత్తం వస్తుంటారని వారి ఆకలి తీర్చుటకు అల్పాహారం అందజేయడం అభినందనీయమన్నారు. అన్ని దానముల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని




ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న గండూరి కృపాకర్ అభినందనీయులని తెలిపారు. ఈ కార్యక్రమం లో సోమా రత్నకుమారి పైడిమరి కేశవులు వరుణ్ సాయి, పైడిమరి లక్ష్మణ్, గుడిపాటి నాగరాజు, తీరేటపల్లి సతీష్, జూలకంటి నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న భోజనం బిల్లులు విడుదల చేయాలి

*ఆలేరు, జూలై 12, ప్రభాతవార్త:*

పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్; పీడీఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో టంగుటూరు, శారజీపేట ఆలేరు పలు గ్రామాల్లో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బందును విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న బోజనం బిల్లులను వెంటనే విడుదల చేయాలని అలాగే పెండింగ్ పాఠ్యపుస్తకాలు అందించి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్స్ అందించాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని మన ఊరు మన బస్తీ మన బడి పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేయాలని అన్నారు. ఈ బంద్‌కు డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చెన్న రాజేష్, డివైఎఫ్ఐ నాయకులు మాదాని నవీన్




మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కందుల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు కంతి విక్రం సభ్యులు కాముని ప్రవీన్, మహేష్, ప్రదీప్, పీడీఎస్‌యు నాయకులు ఎం. మధు, ఎం. మహేష్, నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రమాద బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలి

*బీబీనగర్, జూలై 12 ప్రభాతవార్త*

గ్రామాల్లో పారిశుద్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రమాద బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం రూ.19 వేలు అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దీక్షలు బుధవారం 7వ రోజుకు చేరగా, దీక్షలకు మిసన్ భగీరధ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జంజిరాల శ్రీనివాస్‌తో కలిసి సంఘీభావం తెలిపిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జిఓ 51ని సవరించాలన్నారు. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు బాలరాజు, సిఐటియు మండల కన్వీనర్ గాడి శ్రీనివాస్, నాయకులు మందడి దేవేందర్‌రెడ్డి, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు పాశం బాలయ్య, ఎండి.ఉమర్, గ్యార సురేష్, సిల్వేరు రమేష్, మునేశ్వర్‌రెడ్డి, గుర్రం మార్కండేయ, బండి మల్లేశం,



సంతోష్‌కుమార్ సునిత, పల్లవి, పావని తదితరులున్నారు.




# అపోలో వైద్యుల బృందంచే గుండె సంబంధిత వ్యాధి నిర్ధరణ

*సూర్యాపేట,జులై 12, ప్రభాతవార్త:*

తేదీ 14.07.2023 సంవత్సరం నాడు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నందుఅపోలో వైద్యుల బృందంచే గుండె సంబంధిత వ్యాధి నిర్ధరణ క్యాంపు నిర్వహించబడును.అప్పుడే పుట్టిన పిల్లలనుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ ఉదయం 9గంటల నుండి సాయంత్రము 4 గంటల వరకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వారికిసలహాలు సూచనలు మరియు ఉచిత మందులు ఇచ్చి చికిత్స చేస్తారు మరియుఅవసరమైన వారికి ఆపరేషన్లు కూడా నిర్వహించబడును.

# జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్ కు గుండె నొప్పి.

*సూర్యాపేట,టౌన్ జులై 12, ప్రభాతవార్త:*



జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ల జనార్ధన్ యాదవ్ ఈరోజు మధ్యాహ్నం భోజనం చేసే సమయంలో గుండె నొప్పితో తీవ్ర అస్వస్థకు గురై హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు.త్వరగా కోలుకోవాలని కోలుకోవాలని పలు విద్యార్థి సంఘ నాయకులు, మిత్రులు కోరుక ‘ంటు న్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

*తుంగతుర్తి 12 ప్రభాతవార్త*

సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన కసరబోయిన మహేష్ సిఎం సహాయనిధి కింద రూ.40,500 మంజూరు కావడంతో ఆ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావులపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కొమ్మనమైన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరణ

*ఆలేరు, జూలై 12, ప్రభాతవార్త:*



బీసీ సంక్షేమ యువజన విద్యార్థి సంఘాల నేతలతో కలిసి బీసీ రాజకీయాల ప్లీనర్బీ పోస్టర్‌ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వరికుప్పల మధు, ఆలేరు నియోజకవర్గం అద్యక్షులు పెరపు రాములు ఆద్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు రాజకీయ అధికారమే లక్ష్యంగా ఈ నెల 15న హైదరాబాద్‌లో బీసీల రాజకీయ ప్లీనరీ విజయవంతం చేయాలని బీసీ డిక్లరేషన్ పేరుతో మరోసారి బీసీలను మోసం చేస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఖమ్మంపల్లి శ్రీరాములు, జూకంటి ప్రవీణ్, ఎగ్గిడి శ్రీశైలం, మొక్కల బాలయ్య, కొరుటూరి సిద్దులు, పేరపు బాబు, ఒగ్గు బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల ఉచిత కరెంటు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం

తుర్కపల్లి (ప్రభాతవార్త):

24 గంటల ఉచిత కరెంటును అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని, మూడు అంగన్వాడీ కేంద్ర భవనాలకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం వాసాలమర్రి గ్రామంలో ఒక కోటి 65 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సబ్ స్టేషన్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 9 సబ్ స్టేషన్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాసాలమర్రి గ్రామంలో గతంలో 103 ఎకరాలు విస్తీర్ణం సాగా కాగా ఇప్పుడు 1127 ఎకరాలు సాగులోకి వచ్చిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మిషన్ కాకతీయ, మిషన్ భగీరథతోపాటు పుట్టిన పాప నుండి చనిపోయే వ్యక్తి వరకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని అన్నారు. అవగాహన లేని కాంగ్రెస్ నాయకులు రైతులపై చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. చేనేత, గీత కులవృత్తులకు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల అభివృద్ధిని చూసి కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులకు కరెంటు షాక్ కొడుతుందని అన్నారు. దేశంలో అన్నం పెట్టే రాష్ట్రం నెంబర్ వన్ రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. మద్దతు ధర ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. రైతుల బతుకులు చేయాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారని అన్నారు. తెలంగాణ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రభుత్వానికి అనేక అవార్డులు వచ్చాయని



అన్నారు. రాబోయే కాలంలో బంగారు తెలంగాణ సాధనగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విన్నపరెడ్డి నరేందర్‌రెడ్డి, సిడిపిఓ చంద్రకళ, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఎస్ఈ, శ్రీనాథ్, డిఈ మల్లికార్జున్, ఏడి ఆనంద్ రెడ్డి, ఏఈ బిక్షపతి, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, సర్పంచులు నాంసాని సత్యనారాయణ, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, వెన్నకుచి రామ్మోహన్ శర్మ, ఇమ్మడి మల్లప్ప, నాగారం మహేందర్, కోఆప్షన్ రహమత్, పీహెచ్సీ డాక్టర్ సుధీర్‌రెడ్డి, ఎంఈఓ జంగిటి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, విద్యుత్ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# - రేవంత్ వ్యాఖ్యలకు భగ్గుమన్న నిరసన జ్వాలలు

మునుగోడు జూలై 12 (ప్రభాతవార్త)

రైతులకు ఉచిత కరెంటు ఊపిరిలాంటిదని ఉచిత కరెంటును రద్దు చేసి రైతుల ఊపిరి తీయాలని చూస్తే బిఆర్ఎస్‌ప్రభుత్వం మిమ్ములను బొందపెడుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి అన్నారు. ఉచిత విద్యుత్‌పై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కెటిఆర్ ఆదేశాల మేరకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సూచనతో బుధవారం మండలకేంద్రంలో మండలపార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బండ పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉచిత కరెంటు రద్దు చేయడానికి కుట్రలకు పాల్పడుతున్నాడన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత కరెంట్ ఇవ్వడం వలన రైతులు సమృద్ధిగా పంటలు పండించుకొని అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఈ అభివృద్ధి చూసి ఓర్వలేని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులకు 3 గంటల కరెంటు మాత్రమే చాలని చేసిన వ్యాఖ్యలు మళ్లీ దుర్భిక్ష పరిస్థితిలోకి తీసుకెళ్లే విధంగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో వ్యవసాయరంగాన్ని నాశనం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని రైతుల పట్ల దుర్మార్గపు ఆలోచనలు ఉండని మండిపడ్డారు. తెలంగాణ రైతులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, వైస్ ఎంపిపి అనంత వీణలింగస్వామిగౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవిముదిరాజ్, మండల మహిళ అధ్యక్షురాలు కుంచె జ్యోతి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పాఠశాలలో ప్రవేశాల కొరకు విద్యార్థులకు క్రీడా పోటీలు

భువనగిరి, (ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో నాలుగవ, ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు టీటీఎస్ఎస్ అకింపేట వారి ఆదేశాల ప్రకారం హాకీంపేట్/ఆదిలాబాద్/కరీంనగర్‌లలో ప్రవేశాల కొరకు యాదాద్రి భువనగిరి జిల్లాలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల భువనగిరి జిల్లా స్థాయి ఎంపికలు (17) మండలాల నుండి (120) మంది నాలుగవ తరగతి, ఐదవ తరగతి బాలబాలికలకు పోటీలను నిర్వహించడం జరిగిందని, ఈ యొక్క పోటీలలో వ్యాయామ ఉపాధ్యాయులచే 9 విభాగాలు అయిన ఎత్తు, బరువు, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, ఫ్లెక్సీబిలిటీ టెస్టు, షటిల్ పరుగు, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్‌త్రో, 800ల మీటర్ల పరుగు పోటీలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో నిర్వహించగా క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 4వ,5వ తరగతి బాలబాలికలను రాష్ట్ర స్థాయిలో ఈ నెల 27, 28 తేదీలలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో యాదాద్రి భువనగిరి జిల్లా నుండి పంపించడం జరుగుతుందని జిల్లా యువజన, క్రీడల అధికారి తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారికే ధనంజనేయులు, ఎస్టీఎఫ్ సెక్రటరి స్టాలిన్‌బాబు, మెడికల్ ఆఫీసఱన సాయిచందు, వ్యాయామ ఉపాధ్యాయులు, బాలకృష్ణ, వెంకటరహణ, కృష్ణమూర్తి, చంద్రమౌళి, మధుసూదన్, మల్లేశం, రమేష్‌రెడ్డి, నరసింహా, ఆఫీసు సిబ్బంది, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

చింతపల్లి,12జూలై,(ప్రభాతవార్త:

గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతపల్లి మండల కేంద్రంలో కొనసాగుతున్న సమ్మె బుధవారం నాటికి 7వ రోజుకు చేరుకుంది.కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు.వారికి ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడుతూ గ్రామ పంచాయితీ న్యాయమైన సమస్యలు

పరిష్కరించాలని అన్నారు.కనీస వేతనం 28వేలు ఇవ్వాలని, ,కారోబార్ బిల్ కలెక్టర్‌లకు కనీస వేతనం అమలు చేయాలని,,కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.అధికారులు ,ప్రజా ప్రతినిధుల వేధింపులు ఆపాలని అన్నారు.కరోనా సమయంలో వారి ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించారని,వారి సేవలను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిపి సంఘం మండల కార్యదర్శి మాదగుల సైదులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వట్టికోటి శ్రీకాంత్, శంషుద్దీన్, తుమ్మరి యాదయ్య, బుర్రి నరసింహా, కోదుట లక్ష్మయ్య, గడ్డం పెంటయ్య, యాదయ్య, కోదుటి శాంతమ్మ, గ్యార భారతమ్మ, నిమ్మల లక్ష్మమ్మ, యాదమ్మ, కడారి అలివేలు,తదితరులు పాల్గొన్నారు.

## విషాహారం తిని మృతి చెందిన కుక్కలకు పోస్టు మార్టం

వలిగొండ (ప్రభాతవార్త:



మండలంలోని ఆరూర్ మధిర మత్స్యగిరి గుట్ట వద్ద శనివారం గుర్తుతెలియని వ్యక్తులు విషాహారం ఇచ్చి చంపిన కుక్కలను గ్రామం పక్కన గుంతలో పాతి పెట్టారు. ఆదివారం ఆరూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా బుధవారం సమాచారం తెలుసుకున్న పోలీసులు తహసిల్దార్ గణేష్‌నాయక్, ఎస్ఐ ప్రభాకర్ తమ సిబ్బందితో కలిసి పశు వైద్యాధికారులు రామోహన్‌రెడ్డి, సంధ్య తమ తమ సిబ్బందితో కలిసి కుక్కలను పాతిన గుంత జెసిబితో తొవ్వి మృతి చెందిన కుక్కలను బయటకు తీసి పోస్టు మార్టం నిర్వహించి అవయవాలను పరీక్షల నిమిత్తం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపనున్నట్లు పశువైద్యాధికారులు తెలిపారు.




## తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్స్ ప్రారంభం

రాజాపేట (ప్రభాతవార్త:

రాజాపేట మండలం రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కోఆర్డినేటర్ గాయం బాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన వివరాలు తెలిపారు. మధ్యలో బడి మానేసిన వారికి, అనివార్య కారణాల వలన చదువుకోని వారికి, ఇది మంచి అవకాశం అని తెలిపారు. అపరాధ రుసుము లేకుండా ఈనెల 10వ తేదీ నుండి వచ్చే నెల అనగా ఆగస్టు 10వ తేదీ వరకు అడ్మిషన్స్ తీసుకొనబడుతుందన్నారు. వివరాలకు అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎం.ఆంజనేయులు సెల్ నెంబర్ 9705786525కి ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

## మధ్యాహ్నం భోజనం ఏజెన్సీల ధర్నా

రాజాపేట (ప్రభాతవార్త:



మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ సభ్యులు బుధవారం రాజాపేట మండల విద్యా వనరుల కేంద్రం ముందు ధర్నా చేపట్టారు. గత కొన్ని నెలల నుండి మధ్యాహ్నం భోజనం బిల్లులు రావడంలేదని తెలిపారు. అదేవిదంగా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఏజెన్సీల వేతనాలు పెంచుతూ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలంఒలని పలు గ్రామాల ఏజెన్సీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని మండల విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలన్నారు.

## పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం

తుర్కపల్లి (ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో బుధవారం పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సంఘం మండల అధ్యక్షుడు పెండెం జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదు తీసుకొని, పద్మశాలి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారుడు డాక్టర్ అంబటి చెన్న కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మ రవీందర్, జిల్లా ప్రచార కార్యదర్శి పెండెం రవి, సభ్యులు పెండెం రాములు, పెండెం శంకర్, పెండెం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ

తుర్కపల్లి (ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల కేంద్రంలో బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని పాఠశాలలను బందు చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడియా రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్న ఇంకా పాఠ్య పుస్తకాలు ఉందా లేదని, స్కూల్‌లలో మూత్రశాలలు సక్రమంగా లే విద్యార్థులు అనేక ఇబ్బంది పడుతున్నారని, ప్రైవేట్, కార్పొరేటర్ స్కూల్‌లో ఫీజులు అధికంగా వసూలు చేస్తున్నారని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ బుక్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు జహంగీర్, మండల నాయకులు గిరావత్ అఖిల్, సాయిరాం, గణేష్, వెంకటేష్ రాజశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

## - రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీల దిష్టిబొమ్మల దగ్ధం

*నేరేడుచర్లటౌన్ జూలై 12 ప్రభాతవార్త*

తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు బుధవారం నేరేడుచర్లలో పట్టణ, మండల అధ్యక్షులు చల్లా శ్రీలతారెడ్డి, అరిబండి సురేష్‌బాబు ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించి అనంతరం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు,మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, చెరువు సంఘం చైర్మన్ యామిని వీరయ్య, కౌన్సిలర్లు తాళ్లూరి సాయి, వేమూరి నారాయణ నాగవేణి, మాజీ జడ్‌పిటిసి అన్నపురెడ్డి నారాయణరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, మాజీ సర్పంచ్‌లు ఆకారం వెంకటేశ్వర్లు, నన్నెపంగ వెంకటలక్ష్మి, కల్లూరు



సర్పంచ్ నాగరాజు, ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంజమూరు మల్లయ్య, ఇంజమూరు రాములు, తుమ్మలూరు సైదిరెడ్డి, ఆకుల జగతయ్య, రాజేష్, చంద్రయ్య, సులువ యాదగిరి,కుంకు శ్రీనివాసరావు, బొడ్డుపల్లి సుందరయ్య, నందిపాటి హిందుజ, గోపగాని మారయ్యగౌడ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*నేరేడుచర్లటౌన్ జూలై 12 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలను అప్పులపాలు చేసి బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న మోసాలకు నిరసనగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు బుధవారం నేరేడుచర్ల మండలంలోని నర్సయ్యగూడెంవిద్యుత్ సబ్‌స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి, కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగు నాగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్‌రెడ్డి, ఇనపాల పిచ్చిరెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, పాండునాయక్, ఖాదర్, ఆరె కృష్ణారెడ్డి, రామకృష్ణ, జంగిలి



వెంకటేశ్వర్లు, సైదా, గుంటూరు శ్రీను,వెంకటేష్‌రెడ్డి, కాపరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# యువ ఉత్సవ్ పోటీల్లో ఎన్ఆర్ఎస్ కాలేజి విద్యార్థి ప్రతిభ

*కోదాడ రూరల్, జూలై 12 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం నిర్వహణలో నడిచే నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్, జీ20ల నిర్వహణలో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి యువ ఉత్సవ్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో భాగంగా కాలేజి విద్యార్థులకు డ్రాయింగ్, డ్యాన్స్, వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో కోదాడకు చెందిన ఎన్ఆర్ఎస్ కాలేజికి చెందిన పలువురు విద్యార్థులు పలు విభాగాల్లో పాల్గొన్నారు. డ్రాయింగ్ పోటీలలో కళాశాల విద్యార్థిని పిడమర్తి పావని జిల్లా స్థాయిలో తృతీయ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన జరిగిన కార్యక్రమంలో బహుమతి సాధించిన పావనిని కళాశాల చైర్మన్




రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్‌రెడ్డి, కరస్పాండెంట్ వై. నాగేశ్వరరావులతో పాటు ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రావు, పలువురు అధ్యాపకులు జి. వెంకటరమణ, సాంబశివరావు, నటరాజ్, సైదానాయక్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావులు అభినందించారు. నూతనంగా స్థాపించిన తమ కాలేజ్ విద్యార్థి జిల్లా స్థాయిలో బహుమతి సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట విద్యుత్ సబ్ స్టేషన్ ముందు బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. రాజాపేట మండల కేంద్రంలో సబ్ స్టేషన్ ముందు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పైన ఉచిత విద్యుత్ ఇవ్వలేరని అమెరికాలో తాన మహాసభలలో మాట్లాడిన మాటలు వక్రీకరించి బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపైన బురదజల్లే ప్రయత్నం చేసి ప్రజలలో కాంగ్రెస్ పార్టీ ఆదరణ పెరుగుతుంటే ఓర్వలేక నాన్న యాతన చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు ఖబర్దార్ అని రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్ విట్టల నాయక్, ఓబీసీ మండల అధ్యక్షుడు బొంత సుధాకర్, సీనియర్ నాయకులు జూకంటి వీరయ్య, రంగ నరేష్, ఎన్ఎస్ఈ జిల్లా కార్యదర్శి రవీంధ్రనాధ్ చౌవన్, నాయకులు నడిచెట్టి కనకయ్య, రాజాపేట మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, ఎస్సీ మండల కన్వీనర్ గొల్లూరు శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ రాంగళ్ళ అమరేందర్ పాల్గొన్నారు.

# ఈవిఎంలపై ఓటర్లకు అవగాహన కలిగి ఉండాలి

## - తహసిల్దార్ జయశ్రీ

*హుజూర్‌నగర్ జూలై 12 ప్రభాతవార్త*



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వీవి ప్యాడ్‌ల పనితీరుపై ప్రతి ఓటరు అవగాహన కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయంలో ఈవిఎం మిషన్లు ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ వజ్రాలజయశ్రీ తెలిపారు. బుధవారం ఈవిఎంల ద్వారా ఓటు వేసే విధానం, పనితీరు, పారదర్శకత తదితర అంశాలపైఓటర్లకు ఆమె అవగాహన కల్పించారు. మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈవిఎంల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎలక్షన్ డిటి గాలి శ్రీనివాస్, ఆర్ఐలు షరీఫ్, సూర్యనారాయణ,సిబ్బంది పాల్గొన్నారు.




# గ్రామపంచాయితీ సిబ్బంది పట్ల ముఖ్యమంత్రి దయ చూపాలి

*మేళ్ళచెరువు జూలై 12 ప్రభాతవార్త*



స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం మండలస్థాయి గ్రామపంచాయితీ పారిశుద్ధ్య కార్మికుల,ఉద్యోగుల 7వరోజు నిరవధిక సమ్మె కొనసాగింది. మండల పరిషత్‌నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమ్మె సభలో సిఐటియు జిల్లా కమిటి బాధ్యులు, మండల సిపిఎం కార్యదరి వట్టెపు సైదులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వ పథకాలను అన్ని విధాలుగా అమలు చేయడంకోసం రాత్రింబవళ్లు పని చేస్తున్న గ్రామపంచాయితీ సిబ్బంది పట్ల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికెసిఆర్ శ్రద్ధ, దయ చూపాలని వారి న్యాయమైన కోర్కెలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ఒక్కరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని, కనీసం రూ.25వేలు వేతనం ఇవ్వాలని, అర్హులను కార్యదర్శి నియామకం చేయాలని, మల్టీపర్పస్ విదానం రద్దు చేయాలని, నిరుపేదలైన గ్రామపంచాయితీ సిబ్బంది పట్ల అనుకూల వైఖరి చూపించి సిబ్బంది కుటుంబాలకు అన్ని విధాలుగా మేలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ పర్మినెంట్ ఉద్యోగులుగాగుర్తించాలని కోరారు. తదుపరి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సమ్మె శిబిరంలో సంఘ అధ్యక్షులు అన్నెపంగు వెంకటేశ్వర్లు, పసుపులేటి మల్లికార్జునరావు, జనిగె వెంకటేశ్వర్లు, సంకూరి శ్రీనివాసరావు, కేతవరపు సైదులు, సాదా వెంకన్న, భూక్య సైదా, చలమంచి వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, వీరయ్య, మోషయ్య, కాశీనాధం, కోటయ్య, రాణి, జ్యోతి, వనిత, దేవకర్న, మరియమ్మ, భూలక్ష్మితోపాటు అన్ని గ్రామపంచాయితీల పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# పాఠశాలలు బంద్ ప్రశాంతం

*నేరేడుచర్లటౌన్ జూలై 12 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని బుధవారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీనుమాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇంకా పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అందించలేదని, అనేక పాఠశాలల్లో మూత్రశాలలు సక్రమంగా లేవని, ఉపాధ్యాయులు సమస్యలతో కొన్ని పాఠశాలలు ఇబ్బంది పడుతుంటే విద్యార్థులు లేక మరికొని పాఠశాలలు మూసివేస్తున్న దుస్థితి నెలకొందన్నారు.ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలకు అనుమతులిచ్చి ఎటువంటి నిబంధనలు లేకుండా విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్య క్రమంలో తమ్మిశెట్టి శివ, చెవుల సంతోష్, హర్ష, సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

*తుంగతుర్తి 12 (ప్రభాతవార్త)*

రైతాంగానికి మూడు గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందని రైతాంగ వ్యతిరేక మాటలు మాట్లాడిన టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెలుగుపల్లి, వెంపటి, గొట్టిపర్తి, బండరామారం తదితర గ్రామాల్లో రేవంత్‌రెడ్డి మాటలను ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దగ్ధం చేసే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పనికిరాని మాటలు మాట్లాడి ప్రజలను రైతాంగాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. రైతుల కోసం 12 గంటల ఉచిత కరెంట్ రైతు బీమా, రైతు బంధు తదితర పథకాలతో రైతులకు మేలు చేకూరేలా అనేక కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి రైతాంగం పట్ల మాట్లాడిన మాటలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మండల సబ్ స్టేషన్ వద్ద కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):*

యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం సబ్ స్టేషన్‌లో కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కానుగు బాలరాజు గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బీజేపీకి బి టీం అని మరోసారి నిరూపితమైందని, రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా సత్యాగ్రహ దీక్ష పిలుపుని నీరుగార్చాలని, ఉచిత విద్యుత్ పైకి దృష్టి మర్చలాని ప్రయత్నిస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత్ విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తుందని, 12 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదన్న విషయం ఏ సబ్ స్టేషన్‌కు వెళ్లిన తెలుస్తుందని, తొమ్మిదేళ్లలో విద్యుత్ సంస్థలను రూ.60వేల కోట్ల అప్పుల్లో ముంచి తన అవినీతికి బలిపెట్టిన ఘనుడు కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టౌన్ అధ్యక్షులు భరత్ గౌడ్, కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆరె యాదగిరి గౌడ్, కలకుంట్ల బాల్ నర్సయ్య గౌడ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుబీమాపథకం సద్వినియోగం చేసుకోండి

*- మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్*

మునుగోడు జూలై 12 ప్రభాతవార్తరైతు బీమా పథకానికి ఈనెల 18 వరకు పాస్‌బుక్‌లు ఇచ్చి ఇప్పటి వరకు రైతు బీమా దరఖాస్తు చేసుకోనివారువెంటనే దరఖాస్తు చేసుకోగలరు. 18నుండి 59 సంవత్సరాలు (14.8.1964 నుండి 14.8.2005 వరకు) వయసు ఉన్న వారు అర్హులు. ఇదివరకే రైతు బీమా చేయించుకున్న రైతులు ఆధార్‌కార్డులో ఏమైనా మార్పులు ఉన్నాలేదా మీ నామినీని మార్చాలనుకున్నా మీ క్లస్టర్ ఏఈవోను సంప్రదించగలరు. దరఖాస్తు చేసుకోవడానికి కావలసిన పత్రాలు.. 1.పాస్‌బుక్ జిరాక్స్, 2.పట్టాదార్ అధార్ జిరాక్స్, 3.నామిని ఆదార్ జిరాక్స్, 4.రైతు బీమాఫారంలు జత చేసి ఏఈవోకు ఇవ్వగలరు. పట్టాదారే స్వయంగా వచ్చి దరఖాస్తు ఇవ్వాలి.




# జానకిపురం గ్రామానికి బస్సు నడపండి

*అడ్డగూడూరు 12 (ప్రభాతవార్త)*

అడ్డగూడూరు మండలంలోని జానకిపురం గ్రామానికి బస్సు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ యాదగిరిగుట్ట డిపో సిఐ హస్సేన్‌కు బిసి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపకులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ వినతిపత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జానకిపురం గ్రామానికి దాదాపుగా 20 ఏళ్లుగా నడిపించిన ఈ బస్సును కరోనా సమయంలో నిలిపి వేయడం జరిగిందని అన్నారు. జానకిపురం, చిన్నపడిశాల, చౌళ్లరామారం గ్రామాల నుండి తిరుమలగిరి, మోత్కూరు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. డిపో మేనేజర్ స్పందించి బస్సును పున:ప్రారంభించాలని కోరారు. ఆయన వెంట దేవాంజిగౌడ్, సైదులు ఉన్నారు.

# గ్రామపంచాయితీ పారిశుద్ధ్య కార్మికుల అర్ధ నగ్న సమ్మె

*ఆత్మకూర్ఎస్, జూలై 12, (ప్రభాతవార్త):*



తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న గ్రామపంచాయితీ పారిశుద్ధ్య కార్మికుల సమ్మె బుధవారం ఏడో రోజు మండల పరిషత్ కార్యాలయం ముందు అర్ధ నగ్న ప్రదర్శనగా నిరసన తెలిపారు. పాటలు పాడుతూ డప్పు వాయిద్యాలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తన్నీరు వెంకన్న, అశోక్, సైదులు, యాదగిరి, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు, కళాశాలల బంద్ విజయవంతం

*నూతనకల్ 12 (ప్రభాతవార్త)*

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల బంద్ బుధవారం విజయవంతమైందని పిడిఎస్‌యు సూర్యాపేట డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్, ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఉప్పుల మధు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు న్యాయమైన విద్య అందించాల్సి బాధ్యత ప్రభుత్వంపై ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ మరోవైపు ప్రైవేట్, కార్పోరేట్ విద్యారంగాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. ఫీజుల దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల నోటిఫికేషన్ విడుదల చేసి పర్యవేక్షణ అధికారులైన డిఈఓ, డిప్యూటీ డిఈఓ, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సందీప్, తిరుమలేష్, బాలకృష్ణహరీష్, పిడిఎస్‌యు నాయకులు మనికుమార్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మిల్లులో హామాలీ మృతి

*శాలిగౌరారం 12 (ప్రభాతవార్త)*

శాలిగౌరారం మండలంలోని వల్లాల గ్రామ శివారులో ఉన్నటువంటి సాయి బాలాజీ పారాబాయిల్డ్ రైస్ మిల్లులో హమాలీ మృతి చెందాడు. శాలిగౌరారం ఎస్ఐ ఉప్పల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రానికి చెందిన అమిత్‌కుమార్(21) దాదాపు 9 నెలల క్రితం మండలంలోని వల్లాల రైస్ మిల్లులో పనిచేయుటకు వచ్చి ఇక్కడే హమాలీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం 6 గంటల సమయం నుండి రాత్రి 2 గంటల సమయం షిఫ్ట్‌లో భాగంగా పనిచేసుకుంటుండగా ప్రమాదవశాత్తు ప్లాంట్ సెక్షన్ నందు ఎలివేటర్ పైన ఉన్న పుల్లి యొక్క సాఫ్ట్ నట్ లాక్ ఊడిపోవడం వల్ల ఆ పుల్లి ఎలివేటర్ నుండి జారి తల వెనక భాగం కుడి వైపు బలంగా తగలడంతో తీవ్ర గాయాలైన అమిత్‌కుమార్‌ను 108లో నకిరేకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం నార్కట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే అమిత్‌కుమార్ మృతి చెందినట్లు అక్కడి వైద్యులు తెలిపారు. మృతుని సోదరుడు విక్కికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

# సెల్ ఫోన్ టవర్‌లోని బ్యాటరీ దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు

*యాదగిరిగుట్ట (ప్రభాతవార్త):*

సెల్ ఫోన్ టవర్‌లోని బ్యాటరీలను దొంగతనం చేసిన ఇద్దరిని బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు యాదగిరిగుట్ట సిఐ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారి వద్ద నుండి రూ.55వేల నగదు, ఒక కారు స్వాధీనం చేసుకున్నట్లు, ఆలేరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో చోరీకి పాల్పడ్డట్టు తెలిపారు. భువనగిరికి చెందిన మాదాసు వినోద్, మాదాసు భానుప్రసాద్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ రైతుల పార్టీ

*నూతనకల్ 12 (ప్రభాతవార్త)*

కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామని హామీ ఇచ్చి కెసిఆర్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని విద్యుత్ కొనుగోలులో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పిన విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ వక్రీకరించి కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తుందని గతంలో కాంగ్రెస్ పార్టీ ఉచిత కరెంట్‌ను తెచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు రుణమాఫీ జరగలేదని రుణమాఫీ జరగకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కావాలని రాష్ట్ర ప్రజలను, రైతులను తప్పుదోవ పట్టించేటటువంటి ప్రకటనలు చేస్తూ గందరగోళానికి గురి చేస్తుందని అన్నారు. నాణ్యతగా 24 గంటల కరెంట్ వ్యవసాయానికి రైతాంగానికి అందిస్తామని అన్నారు. బిఆర్ఎస్ గ్లోబల్ ప్రచారాన్ని నమ్మొద్దని లేనిది ఉన్నట్లు ఉన్నది లేనట్లు ప్రజలను తప్పుదోవ పట్టించడం బిఆర్ఎస్‌కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కట్ట మల్లారెడ్డి, సైదులు, గణేష్, మహేష్‌రెడ్డి, శ్రీను, మధు, సునిల్, బి.మల్లారెడ్డి, చంద్రారెడ్డి, కృష్ణ, మురళి, భాను, చంద్రశేఖర్, వెంకటేష్, మహేష్, శ్రీను, ఎన్ఎస్‌యుఐ నాయకులు అశోక్, టిపిసిసి నూతనకల్ మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 24గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తున్న సిఎం కెసిఆర్

*వేములపల్లి, జూలై 12 (ప్రభాతవార్త)*

వ్యవసాయానికి 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న సిఎం కెసిఆర్ ఆదిశగా నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయకుండా రైతులను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతారెడ్డి అన్నారు. మండలంలోని శెట్టిపాలెం గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. సిఎం కెసిఆర్ 24గంటల ఉచిత విద్యుత్తును సరఫరా చేయడంలేదని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎకరాకు నీరు పట్టాలంటే గంట విద్యుత్ ఉంటే చాలని, మూడు ఎకరాలకు నీరు పట్టాలంటే మూడు గంటల చొప్పున విద్యుత్ సరిపోతుందని వ్యాఖ్యలను బిఆర్ఎస్ నాయకులు వక్రీకరించి కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. సిఎం కెసిఆర్ విద్యుత్ పేరుతో వేలకోట్ల రూపాయలు అప్పులు చేశారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు కొమ్ము వెంకన్న, జిల్లా జాయింట్ సెక్రటరీ బొడ్డు వీరయ్య, పేరెల్లి నాగేష్, చక్కని సత్యం, ఐఎన్‌టియుసి మండల అధ్యక్షుడు రమణాచారి, వార్డు మెంబర్ గిరి, సీనియర్ నాయకులు పుట్టల గురవయ్య, చంటి, యాదయ్య, వినోద్, గోపి, పెద్ద మేతరి వెంకన్న, వనం లక్ష్మీనర్సు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**చింతపల్లి,12జులై,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా చింతపల్లి మండల కేంద్రంలో బుధ వారం బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 24గంటల ఉచిత కరెంటు రద్దు చేసి మూడు గంటలు మాత్రమే ఇస్తాననడం కాంగ్రెస్ యొక్క రైతు వ్యతిరేక విధానాలకు నిదర్శనమన్నారు. 24గంటల ఉచిత కరెంటు అనేది తెలంగాణ ప్రజలకు ప్రాణాధారం లాంటిదని అన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలం గాణ పల్లె కన్నీరు పెట్టిందని ఆనాటి పరిస్థితులను గుర్తు చేశారు. కాంగ్రెస్ కాలంలో సరిపడా కరెంటు ఇవ్వక రాత్రి పూట ఏ వేళ పడితే ఆ వేళ



సమయపాలన లేకుండా కరెంటు ఇచ్చి, రాత్రి వేళల్లో కరెంటు షాక్‌లకు గురై రైతులు చనిపోయేలా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాని దేనని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రైతుబంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్యా సాగర్‌రావు, చింతపల్లి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, నెల్వలపల్లి గ్రామ సర్పంచ్ గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి , మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్‌రావు, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఉజ్జయిని రఘురాం, ఎల్లంకి అశోక్, రైతు విభాగం అధ్యక్షులు మద్రు రామారావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆదిరాల కృష్ణయ్య, యూత్ అధ్యక్షులు ఉజ్జయిని నర్సింహా రావు, మైనార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, విద్యార్థి విభాగం అధ్య క్షులు ఆరెకంటి మురళి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభం శ్రీశైలంగౌడ్, రాటకొండ నరేంద్ర ప్రసాద్, దండేటికార్ ప్రసాద్, బిచ్యనాయక్, చెట్టిపల్లి రవి, యండి ఖాలేద్, వందనపు ఆంజ నేయులు, నల్ల శంకర్, గోవింద్,, శాంతయ్య, ఉప్పల యాదయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**చండూరు రూరల్,12జులై,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపల్ కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా చండూరు మండల కేంద్రంలో హైద్రాబాద్ బయలుదేరిన వాహనానికి బుధవారం సిఐటియు మండల కన్వీనర్ మొగుదాల వెంకటేశం జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపాలిటీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న వెంకన్న, నాంపల్లి సైదులు, లింగయ్య, కళమ్మ, చంద్రమ్మ, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# డాన్‌బోస్కో కళాశాల ద్వారా కార్పోరేట్ ఉద్యోగాలు

**....బాలశౌరి**

**చండూరు రూరల్,12జులై,ప్రభాతవార్త:**

డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో ఈ నెల 10న ఐసిఐసిఐ బ్యాంకు రిలేషన్‌షిప్ మేనేజర్ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. డిగ్రీ పూర్తి చేసిన 25 సంవత్సరాల వయసులోపు అభ్యర్థులు 42మంది హాజరు అయ్యారు. ఇంటర్వ్యూలను టివిఎస్ ట్రైనింగ్ సర్వీసెస్ కంపెనీ తరుపున గోపాల కృష్ణ, ఈఆర్ ఎగ్జిక్యూటివ్ సోర్సింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో ఇంగ్లీస్ అప్టిట్యూడ్ టెస్ట్ నిర్వహించగా 8మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలోఐదుగురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారు. వీరికి డాన్‌బోస్కో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, ఫాదర్ బాల శౌరి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత అభ్యర్థులు కార్పోరేట్ సంస్థలలో మంచి ఉద్యోగాలు



సాధించాలనే ఉద్దేశంలో కార్పోరేట్ సంస్థలను ఆహ్వానించగా, ముందుగా ఐసిఐసిఐ బ్యాంకు ముందుకు రావడం జరిగిందని తెలిపారు .భవిష్యత్తులో నిరంతరం వివిద సంస్థల ద్వారా ఉద్యోగాలు కల్పించ దానికి కృషి చేస్తామని, గ్రామీణ ,పట్టణ ప్రాంత అభ్య ర్థులు ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో కళాశాల యాజ మాన్యం, అధ్యాపకులు రమేష్, వినోద్, చారి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

**చింతపల్లి,12జులై,ప్రభాతవార్త:**



రాష్ట్ర టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి, ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలు నాయక్ హాజరై మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం 24గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తిం దని, 12గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వడంలేదన్న విషయంపై ఏ సబ్ స్టేషన్‌కు వెళ్లినా తెలుస్తుందని, తొమ్మిదేళ్లలో విద్యుత్ సంస్థలను 60వేల కోట్ల అప్పుల్లో ముంచి తన అవినీతికి బలిపెట్టిన ఘనుడు కెసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు దొంతం సంజీవరెడ్డి, ఎంపిపి కొండూరు భవాని ప్రసాద్‌కుమార్, సిరాజ్‌ఖాన్, వెంక టయ్య గౌడ్, అంగిరేకలు గోవర్ధన్, కాసారపు శ్రీను, గుండ్లపల్లి నర్సిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వెంకటయ్య, సుదాకర్‌రెడ్డి, దోతిరెడ్డి, అశోక్‌గౌడ్, ఎంపి టిసి సదానందం, జాంగీర్, దాసరి శ్రీను, తీదేడు సర్పంచ్ జితేందర్‌రెడ్డి, హరినాయక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ముందు కార్మికుల వంటా వార్పు

**నాంపల్లి, జూలై 12 ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె 7వ రోజుకు చేరింది. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ కార్మికులకు వేతనాలను పనికి తగినట్లుగా ఇవ్వాలన్నారు. ప్రభుత్వం కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటుందన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలను పెంచడం లేదని విమర్శించారు. కనీస వేతన చట్టం ప్రకారం గ్రామపంచాయితీ కార్మికులకు నెలకు రూ. 26 వేలు వేతనం ఇవ్వాలన్నారు. పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి నరేష్, గాదెపాక మరియమ్మ, సులోచన, వెంకటయ్య, శంకర్, లక్ష్మణ్, శివ, పార్వతమ్మ, ఈరమ్మ, శివ, ఎల్లయ్య, ఎల్లమ్మ, యాదగిరి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## నారాయణ రెడ్డి మృతి బాధాకరం

**చింతపల్లి,12జులై,ప్రభాతవార్త:**



చింతపల్లి మండలం వర్కల గ్రామానికి చెందిన గడ్డం పెద్ద నారాయణ రెడ్డి మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలం వర్కల గ్రామంలో గడ్డం పెద్ద నారాయణ రెడ్డి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారిలో మనోధైర్యాన్ని నింపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ వింజమూరి రవి, తదితరులు ఉన్నారు.

## రైతుబీమాకు ధరఖాస్తు చేసుకోవాలి

**....మండల వ్యవసాయ అధికారి మల్లేష్**

**చండూరు రూరల్,12జులై,ప్రభాతవార్త:**

జూన్ 18,2023 నాటికి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు,59 సంవత్సరాలలోపు ఉన్న రైతులందరూ రైతుబీమాకు వ్యవసాయ విస్తరణ అధికారివద్ద ధంకాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. మల్లేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం స్థానిక వ్యసాయ కార్యాలయంలో మాట్లాడుతూ గతంలో రైతు బీమాకు ధరకాస్తు చేసుకుని నామిని ఏదైనా కారణాల చేత చనిపోయినా వెంటనే మార్పులు చేర్పులు చేసుకోవాలని తెలిపారు. రైతుబీమా చేసుకోవడానికి తప్పనిసరిగా ధరకాస్తు ఫారం, రైతు పట్టాదారు పాస్‌బుక్ జీరాక్స్, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు కాపీలు జతపరిచి వ్యవసాయ విస్తరణ అధికారి ఇవ్వాలని తెలిపారు.



## పంచాయితీ కార్మికుల సర్వీసును క్రమబద్ధీకరించాలి

**త్రిపురారం,12జులై,ప్రభాతవార్త:**



అరకొర వేతనాలతో అరా కలితో అలమటిస్తున్న అర్హులైన పంచాయితి కార్మికుల సర్వీసును వెంటనే క్రమబద్దీకరించాలని సంఘం జిల్లా అధ్యక్షులు పోలె సాంబయ్య అన్నారు. పంచాయితి ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గత 7రోజులుగా చేపట్టిన సమ్మె సందర్భంగా బుధవారం కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో సంఘం మండలా ధ్యక్షులు దేవోజు సురేష్, ముత్తమ్మ, నాగరాజు, పెంటయ్య, వెంకన్న, హుస్సేనమ్మ, మేకల సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించరని కాంగ్రెస్ నిరసన

## -సబ్ స్టేషన్ ఎదురుగా ధర్నా.. కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**భువనగిరి, ప్రభాతవార్త :** టీపీసీసీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖల్ని వక్రీకరించడాన్ని నిరసిస్తూ భువనగిరి పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సబ్ స్టేషన్ కార్యాలయం వద్దకు కాంగ్రెస్ శ్రేణులు వందల సంఖ్యలో చేరుకుని బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చి తీవ్ర నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ .. దివంగత నేత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఉచిత కరెంటు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. రేవంత్‌రెడ్డి ఉచిత కరెంటుపై రైతులకు అన్యాయం జరిగిందని మాట్లాడితే విషయాన్ని వక్రీకరించి కేటీఆర్ చెప్పడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాబోతుందని తెలిసి ఓర్వలేక పార్టీపై నిందలు వేస్తున్నారని, మీకు దమ్ము ధైర్యం ఉంటే రైతుల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు సంకెళ్ళు వేసి నడి బజార్‌లో కోర్టుకు తీసుకువచ్చిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని విమర్శించారు, మార్కెట్‌ను తీసుకువచ్చిన ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో ఎంతో మంది రైతులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను వెంటనే ఆదుకోవాలని కాంగ్రెస్ నాయకులు డమాండ్ చేశారు. రైతుల పక్షాన నిలబడే పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. కేటిఆర్ జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడిన మాటలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్, పీసీసీ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొనకొండ వనిత, కుక్కదూకు సోమయ్య, చిక్కుల వెంకటేష్, కోట పెద్ద స్వామి, ఆదినారాయణ, పట్కర్ సత్యనారాయణ, పిట్టల బాలరాజు, బీసుకుంట్ల సత్యనారాయణ, ఎం.డీ.అబిద్ అలీ సయ్యద్, రఫీద్‌హుస్సేన్, ఎం.డీ.ఎజాజ్, ముల్తానిషా, ఎడ్ల శ్రీను, చిరంజీవి, ఈరేకార్ నాగరాజు, జంగిడి వినోద్, ఎండీ నజీర్, ఎండీ రఫీఉద్దీన్‌గైరీ, గుర్రం శ్రీనివాస్, చుక్క స్వామి, కోట మహేందర్, పిట్టల వెంకటేష్, తాడూరు నరసింహా, గాజులకుమార్, ఎం.డీ.సమీర్, ఎండీ అహహర్, సాదు, విజయ్, కుర్చేల ప్రసాద్, ప్రసాద్‌బాబు, శ్రీను,ముద్దసాని ఉపేందర్, బొల్లెపల్లి అశోక్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# పరిపాలన సౌలభ్యం కోసమే సమీకృత జిల్లా కార్యాలయం

## అన్ని జిల్లా కార్యాలయాలు ప్రజలకు అందుబాటులో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు



**సూర్యాపేట,జులై 12, ప్రభాతవార్త :** పరిపాలన సౌలభ్యం కోసమే సమీకృత జిల్లా కార్యాలయ సముదాయాన్ని నిర్మించుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పాటిల్ హేమంత్ కేశవ్, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్ మోహన్ రావు, జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం అన్ని జిల్లా కార్యాలయాలు ఒక సముదాయంలోకి తీసుకు రావడం జరిగిందని అన్నారు. జూలై నెల 24 వ తారీఖున రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా కలెక్టరేట్ ప్రారంభించుకున్న తరువాత 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు అన్ని కార్యాలయాలు సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోకి మార్చాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వారి వారి అవసరాన్ని బట్టి అన్ని కార్యాలయాలకు గదులు కేటాయించడం జరిగిందని, ప్రతి కార్యాలయానికి కేడర్ స్ట్రెంత్ స్టోరేజీ అన్ని అంశాలు పరిగణలోకి తీసుకొని కార్యాలయాలు ఎలాట్ చేయడం జరిగిందని, ఇంకా ఏమైనా కార్యాలయాలకు స్థలానికి సంబంధించి ఇబ్బందులు వస్తే జిల్లా అదనపు కలెక్టర్ కు తెలపాలని, వారి కార్యాలయ అవసరాన్ని బట్టి స్థలం ఇవ్వడానికి ఆలోచిస్తామన్నారు. కార్యాలయాన్ని షిఫ్ట్ చేసినప్పుడు ఫైల్స్ అన్ని జాగ్రత్తగా బాక్సులలో పెట్టి శుభ్రతతో నూతన సమీకృత జిల్లా కార్యాలయ సముదాయానికి తీసుకువెళ్లాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులందరూ తమ కార్యాలయాల కరెంటు మీటర్ల కొరకు దరఖాస్తులు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు కలెక్టర్ ఏవో కు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి డిఆర్ఓ రాజేంద్రకుమార్,డిఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వర రెడ్డి,డిఎఫ్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రామానుజుల రెడ్డి, కలెక్టరేట్ ఏవో శ్రీదేవి,డిపిఓ యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి రామారావు నాయక్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి, బి డబ్ల్యు జ్యోతి పద్మ, కే శంకర్ కే దయానందరాణి, డీఈవో అశోక్, ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ జి తిరుపతయ్య, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ మాధవరెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి బి వెంకట్ రెడ్డి, జిల్లా పశువైద్యాధికారి డి శ్రీనివాసరావు, జిల్లా ఎక్సైజ్ అధికారి కే అనిత, సిపిఓ జి వెంకటేశ్వర్లు ఉద్యానవన శాఖ అధికారి బి శ్రీధర్, రోడ్ల భవనాలు అధికారి యాకోబు, జిల్లా కోశాధికారి ఎస్ రవికుమార్, పిడి మెప్మా బి రమేష్ కుమార్, మిషన్ భగీరథ అధికారులు పాపారావు వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# కస్టమ్ రైస్ మిల్లింగ్ పనులను వేగవంతం చేయాలి

## -కలెక్టర్ పమేలా సత్పతి



**భువనగిరి, ప్రభాతవార్త :** ఖరీఫ్, రబీ సంబంధించిన కస్టమ్ రైస్ మిల్లింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆలేరులోని మల్లిఖార్జున పారాబాయిల్ రైస్ మిల్, రాయగిరిలోని శివా పారాబాయిల్డ్ రైస్ మిల్లులలో సీఎంఆర్ పనులను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి,మిల్లర్లు పాల్గొన్నారు.

# నేడు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం: చైర్మన్

**ఆలేరు, జూలై 12, ప్రభాతవార్త:** నేడు ఆలేరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం, ఏఎన్ఆర్ జరిగే బారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ మొత్కపల్లి జ్యోతి ప్రవీణ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని పాల సెంటర్ నుండి ఏఎన్ఆర్ గార్డెన్ వరకు బారీ ర్యాలీ చెపడతామని, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ మంత్రి వర్యులు మోత్కుపల్లి నరసింహులు, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ అద్యక్షులు టేస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌ఱెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమేనేటి సందీప్‌రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డిలు హాజరు అవుతున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని బోజన సౌకర్యం కల్పిస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు



ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ పొరెడ్డి శ్రీనివాస్, డైరెక్టర్‌లు కుండే సంపత్, పత్తి వెంకటేష్, పాశికంటి శ్రీనివాస్, కోరుకోపుల కిష్ణయ్య, గుంటి శ్రీశైలం, భూషణ వెంకటేష్, ఇమ్మిడి రాంరెడ్డి, మూటకొండురు వైస్ ఎంపీపీ ఇలాందుల మల్లేశం, మరల నాగరాజు, గోటిపర్తి బాలరాజు, గాగులోతు మోతిరం, ఎగ్గిడి అశోక్, ఉప్పాలించి సత్యనారాయణ, గుండ్ల గూడెం సర్పంచ్ ఎస్‌సీ రెడ్డి మహేందర్‌రెడ్డి, డైరెక్టర్‌లుగా పదవి బాధ్యతలు చేపడతారని చెప్పారు. సభకు బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు.

# మంత్రి కేటీఆర్‌ను కలిసిన గొల్లూరి అంజయ్య



**రాజాపేట ప్రభాతవార్త:** జిహెచ్ఎంసీ మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య జన్మదినం సందర్భంగా మంత్రి కల్వకుంట్ల తారక రామారావుని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాండవుల బసవయ్య, వంజరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.